


నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 05, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



## ౯౦ శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో..
# కాంగ్రెస్ జెండా ఎగరాలి

మున్సిపల్ ఎన్నికల్లో బారాస, భాజపాకు డిపాజిట్లు దక్కవు

కాంగ్రెస్ అడ్డా నల్లగొండ జిల్లా

మహిళా శక్తి ముందు ఏ శక్తి ఆగలేదు

రెండేళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం

ఫోన్ టాపింగ్‌కు పాల్పడిన నువ్వా తెలంగాణ జాతిపితవు?

మాజీ సీఎం కేసీఆర్ పై నిప్పులు చెరిగిన రేవంత్

ప్రజా పాలన.. ప్రగతి బాట సభ విజయవంతంపై కాంగ్రెస్‌లో జోష్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలలో లబ్ధి పొందిన లబ్ధిదారులే ప్రచారకర్తలుగా పని చేసి రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ౯౦ శాతం సీట్లు కట్ట పెట్టాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాల గూడ పట్టణ శివారులోని గూడూరు సమీపంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహిళా శక్తి ఏకమై అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు 116 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు అన్ని వర్గాల ప్రజలు తమ అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి ఓటెయ్యాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల్లో ఉన్న ఉన్న అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని, సంక్షేమ పథకాల అమలులో




2 లో..



2 లో..

# ఎన్నికలవేళ... చేరికలు

ప్రారంభమైన అభ్యర్థుల ప్రచారాలు

హామీల వర్షం కురిపిస్తున్న అభ్యర్థులు

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడంతో సూర్యాపేట జిల్లాలో వివిధ పార్టీలలో చేరికలపర్వం ప్రారంభమైంది. భారత రాష్ట్ర సమితి నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సూర్యాపేట పట్టణంలోని పదవ వార్డులో పలువురు టీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్లో చేరారు. రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. అదేవిధంగా 44వ వార్డులో పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

31 వ వార్డులో భారత రాష్ట్రపతి నాయకులు పలువురు కాంగ్రెస్లో చేరారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో చేరికలు కొనసాగుతున్నాయి. అధికార పార్టీ కాంగ్రెస్లో చేరేందుకు ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. చేరిన వారికి హామీలు కూడా ఇస్తున్నారు. ఆయా వార్డులలో రాజకీయ పక్షాలు ఎన్నికల కార్యాలయాలను ప్రారంభిస్తున్నారు. సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డులో

# వామ్మో... పెద్దపులి

## వరుస దాడులతో వణికిపోతున్న ప్రజానీకం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్దపులి సంచారం ప్రజల గుండెల్లో గుబులు రేపుతోంది. వరుసగా పశువులపై జరుగుతున్న దాడులు, రాత్రివేళల్లో కనిపిస్తున్న కదలికలతో గ్రామాలు అప్రమత్తమయ్యాయి. ఎక్కడి నుంచి వచ్చి, ఎటు మాయమవుతుందో అర్థంకాక అధికారులు కూడా చుక్కలు చూస్తున్న పరిస్థితి నెలకొంది. జిల్లాలోని

అధికారులకు చుక్కలు చూపిస్తున్న వైనం

యాదాద్రి జిల్లాలో రాత్రి వేళల్లో సంచారం

అన్నదాతల గుండెల్లో భయం ..భయం

ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో..

పులి సంచార సమీప గ్రామాల్లో టాం... టాం

2 లో..

## ౯౦ శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### మొదటి పేజీ తరువాయి..

ఎలాంటి వివక్షతకు తా వు లేదన్నారు. రాష్ట్రంలో 25.3 లక్షల మందికి రుణమాఫీ అందించామని, 9000 కోట్లతో రైతు భరోసా గత ఖరీఫ్ లో అందించామని, మున్సిపల్ ఎన్నికల అనంతరం యాసంగి సీజన్ కు రైతు భరోసా నిధులు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం వరి ఏ స్తే ఉ రి అన్న కాలానికి చరమగీతం పాడి రైతుల పంటలకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలబోనస్ అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన,మెరుగైన సాంకేతికతను జోడించిన అధునాతనమైన విద్యను అందించేందుకు రాష్ట్రంలోని వంద నియోజకవర్గాల్లో 20వేల కోట్లతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు గృహ వినియోగదాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పెట్రోల్ బంకుల కేటాయింపు, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం ఉపాధికి క్యాంటీన్ల నిర్వహణ, వడ్డీ లేని రుణాలు అందించడంతోపాటు బస్సుల నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాజెక్టులు, లిఫ్టులు త్వ రిత గతిన పూర్తి చేస్తామని, నల్లగొండ జిల్లా ఫ్లోరిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపమన్నారు. 30కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గాన్ని కాంగ్రెస్ హయాంలో పూర్తిచేస్తే, గత పదే ళ్ల బారాస కాలంలో ఆ పనులను పూర్తిగా నిరక్ష ్యం చేశారన్నారు. అదే పనులు సకాలంలో పూర్తయితే 3.60 లక్షల ఎకరాలకు సాగును అందించేందుకు మార్గం సుగమం అవడంతో పాటు లిఫ్టుల ద్వారా వందల కోట్ల విద్యుత్ బిల్లులు వృధా అయ్యేవి కావన్నారు. రెం డేళ్లలో ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేసి గ్రావిటీ ద్వారా దాని కింద స్థిరీకరించిన ఆ యకట్టుకు సాగునీరు అందిస్తామన్నారు. పదేళ్లలో తెలంగాణ వెనుకబాటుతనాన్ని గుర్తించిన ప్రజలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గుర్తు చేసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలన్నారు. బారాసకు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల డిగే హక్కు లేదని, ఓట్ల కోసం వచ్చిన బారాస నాయకులను నిలదీ సి వారిచ్చినవి తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉన్నారని 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, 6.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు అందించామని ఏప్రిల్ లో ఇందిరమ్మ రెండో విడత పథకాన్ని ప్రారంభించి అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇడ్లు ఇస్తామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ బాగా వేయాలని మున్సిపాలిటీల అభివృద్ధికి జిల్లాకు 2028 కోట్లు నిధులు మంజూరు చేస్తే మిర్యాలగూడ మున్సిపాలిటీకి 295 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జాతిపితగా ఆచార్య జయశంకర్ ను పిలవాలని, పార్టీ భవిష్యత్తు ఫణంగా పెట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని తెలంగాణ తల్లిగా కొనియాడాలన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని బస్తీలు కాలనీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ని గెలిపించాలన్నారు. ఫోన్ టాపింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేస్తే తెలంగాణ జాతికే అవమానం అన్న ఆ పార్టీ నాయకులు తెలంగాణ సమాజానికి ఏమి సమాధానం చెబుతారన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ట్రిక్కులకు ప్రజలు ఓట్లేయరన్నారు. అంతకుముందు మిర్యాలగూడ నియోజకవర్గానికి 200 కోట్లతో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన చేశారు. అనంతరం 13,408 స్వయం సహాయక సంఘాలకు సుమారు 12 వందల కోట్ల విలువ చేసే వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. జై కాంగ్రెస్ అంటూ సభికుల హర్షద్వారాల మధ్య బిగ్గర గా నినాదాలు చేసి వారినిఉత్తేజపరిచారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, వేముల వీరేశం, పద్మావతిరెడ్డి, వంశీకృష్ణ,కుందూరు జైవీర్‌రెడ్డి, మందుల సామేల్, మాజీ ఎంపీ హనుమంతరావు, రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ నేత, గుడిపాటి నరసయ్య పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ... చేరికలు

### మొదటి పేజీ తరువాయి..

బిజెపి ఎన్నికల కార్యాలయాన్ని బిజెపి సీనియర్ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. అదేవిధంగా 22 వార్డులో కూడా పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని బిజెపి నాయకులు ప్రారంభించారు. హుజూర్నగర్లో 28 వార్డులు, కోదాడలో 35 వార్డులు, తిరుమలగిరిలో 15 వార్డులు, నేరేడుచర్లలో 15 వార్డులు, సూర్యాపేటలో 48 వార్డులు మొత్తంగా 141 వార్డులు ఉన్నాయి. 612 మంది వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరంతా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుండి ఎక్కువ నామినేషన్లు దాఖలు చేశారు. రెబల్స్ కూడా పలుచోట్ల రంగంలో ఉండడంతో ఇప్పటికీ బుజ్జగిస్తున్నారు. గెలిపించేందుకు సహకరించాలని పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ఆయా వార్డులలో అభ్యర్థులు ప్రజలకు హామీలు ఇస్తున్నారు. గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తామని కోరుతున్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొంటున్నారు. ప్రచార వాహనాల అనుమతి తీసుకుని ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు ఓటర్ల గృహాలకు వెళ్లి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారానికి మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉండడంతో అందరూ ప్రచార పర్వంలో నిమగ్నమయ్యారు. పోస్టర్లు అంటిస్తున్నారు. నమూనా బ్యాలెట్ పత్రాలను ముద్రించి ఓటర్లకు ఏ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలో సూచిస్తున్నారు. ఫ్లెక్సీలతో దుకాణాలు, ప్రింటింగ్ ప్రెస్ లు రద్దీగా మారాయి. వివిధ పార్టీల అభ్యర్థులు ఆర్డర్లపై ఆర్డర్లు ఇస్తుండడంతో దుకాణాలన్నీ రద్దీగా ఉన్నాయి. కాగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా సరిహద్దుల్లో, చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. అక్రమంగా మద్యం, డబ్బులు, ఓటర్లను మభ్య పెట్టేందుకు అందజేసే తాయిలాలు రవాణా జరగకుండా నియంత్రించే పనిలో ఉన్నారు. ఒకవైపు పోలీస్ శాఖ అధికారులు మరోవైపు ఎన్నికల అధికారులు తనిఖీలు విస్తృతం చేశారు. వివిధ పార్టీల అభ్యర్థులు మేనిఫెస్టోలతో ప్రజల ముందుకు వెళుతున్నారు.

గెలిస్తే మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నీ అమలు చేస్తామని హామీ ఇస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సిబ్బంది విధిగా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈనెల 7, 8, 9 తేదీలలో ఇబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లలో సంబంధిత మున్సిపాలిటీకి చెందిన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, వామపక్షాలు ఆయా వార్డులలో ప్రచారం నిర్వహించేందుకు ఇన్చార్జిలను కూడా నియమించారు. ఇన్చార్జిల ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. పోలింగ్ వరకు ఇన్చార్జిలు ఆయా వార్డుల్లో అందుబాటులో ఉండాలి. రానున్న ఐదు రోజులు ప్రచారం మరింత ఊపందుకోనుంది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

### మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04**

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ 2 వ సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా సింగరేణి కార్మికులకు సైబర్ నేరాలు,మోసాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడతూ సింగరేణిలో బెట్టింగులతో పాటు ఇటీవల సైబర్ క్రైమ్ లు ఎక్కువ కావడం వల్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా వాట్సాప్ ల ద్వారా అధికంగా వచ్చే లింకులు ఓపెన్ చేయడం వల్ల అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతు న్నారన్నారు. ఎటువంటి లింక్స్ వచ్చినా వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. మీకు సంబంధం లేని వ్యక్తులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయవద్దని కోరారు.

పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్లు మన జేబులు ఖాళీ చేస్తారన్నారు.అత్యాశ వల్ల కూడా చాలామంది అనేకమంది చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఎక్కువ డబ్బులు ఆశ చూపించే గ్రూపులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే సైబర్ పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు.డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా లేదని.ఎవరైనా ఫోన్ చేసి కేసులు అయ్యాయని వారెంట్ ఇష్యు అయ్యిందని చెప్పినా కూడా ఎవరూ భయపడకండ అన్నారు.డిజిటల్ అరెస్టు అంతా మోసమ న్నారు. తెలియని నంబర్స్ నుండి ఫోన్లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని తెలిపారు.మనకు తెలిసిన వ్యక్తి నంబర్ నుండి వాట్సాప్ నుండి ఒక ఫోన్ వస్తుందన్నారు. అమౌంట్ కావాలని వచ్చే వాటిని కూడా నమ్మొద్దని డీఎస్పీ తెలిపారు.

## వామ్మో... పెద్దపులి

### మొదటి పేజీ తరువాయి..

అటవీ సరిహద్దు గ్రామాలతో పాటు వ్యవసాయ భూములకు సమీప ప్రాంతాల్లో పులి పంజా ముద్రలు బయటపడటం కలకలం రేపింది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పులి సంచారం ఎక్కువగా ఉంటోందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో పొలాలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది.

**అన్నదాతల గుండెల్లో భయం..**

భయం అన్నట్టుగా పరిస్థితి మారింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి ,రాజాపేట, ఆలేరు, భువనగిరి మండలాల పరిధిలో పెద్దపులి గత కొన్ని రోజులుగా సంచరిస్తుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని తీవ్ర భయాందోళనల నడుమ కాలం వెళ్లదీస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో పెద్దపులి ఒక వ్యవసాయ రైతు చెందిన పశువు పై దాడి చేసి చంపేసింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. 20 రోజులు గడిచిపోతున్న పెద్దపులి సంచారం అంతు చిక్కపోతుండడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారుల వైఖరి పై తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పులి దాడిలో ఇప్పటికే ఆరు మూగజీవాలు బలి అయ్యాయి.

**పశువులే లక్ష ్యంగా దాడులు...**

ఇప్పటివరకు పులి ప్రధానంగా పశువులనే లక్ష ్యంగా చేసుకుని దాడులు చేస్తోందని సమాచారం. దూడలు, ఆవులు మృత్యువాత పడటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులి మనుషులపై దాడి చేయకపోయినా, ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనన్న భయం గ్రామాల్లో నెలకొంది.

**అంతుచిక్కని కదలికలు...**

అటవీ శాఖ అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పులి కదలికలను గమనిస్తున్నారు. ప్రత్యేకంగా అనుభవజ్ఞులైన ట్రాకర్లను రంగంలోకి దింపి పంజా ముద్రల ఆధారంగా మార్గాన్ని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. గస్తీ పెంచడంతో పాటు, గ్రామాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పులి కదలికలపై పూర్తిస్థాయి స్పష్టత రావడం లేదు.

**గ్రామాల్లో హెచ్చరికలు...**

పులి సంచారం ఉన్నట్లు భావిస్తున్న గ్రామాల్లో రాత్రి వేళల్లో బయటకు రావద్దని, ఒంటరిగా పొలాల వైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పశువులను రాత్రి సమయాల్లో సురక్షి త ప్రదేశాల్లో ఉంచాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు.

**ఆందోళనలో ప్రజలు...**

పులి సంచార సమీప గ్రామాల్లో టాం..టాం మొదలైంది. చిన్నపిల్లలు, వృద్ధులను ఇంట్లోనే ఉంచుతూ ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అంతుచిక్కని పులి ఎప్పుడు పట్టుబడుతుందో" అన్న ఉత్కంఠతో జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు.పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు మరిన్ని చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పులి సంచారం పూర్తిగా ఆగే వరకు జిల్లాలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతుందన్నది స్పష్టమవుతోంది.

## భారీ ఊరేగింపుతో “దేవతా నిషానులు“ గుడికి రాక

### మారాయిగూడెం జాతరకు తరలివచ్చిన భక్తజనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు బుధవారం భక్తులు తరలివచ్చారు ఈనెల మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది జాతర రెండవ రోజు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలతో పూనకాలతో దేవత నిశానులను గుడికి తీసుకువచ్చారు రాత్రి 10 గంటలకు సారలమ్మ దేవత గుడికి వచ్చుట తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహించారు ఇదిలా ఉండగా గురువారం తల్లి దేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమాల్లో జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# ఏకగ్రీవ ఎన్నికల నీడలో విషాదం

## అపనిందలతో మల్లమ్మ ఆత్మ అత్యాయత్నం
## ఓటు హక్కు హరింపుపై ఆగ్రహం
## మున్సిపల్ కార్యాలయం ఎదుట 17వ వార్డు ఓటర్ల ధర్నా
## చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తత



**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలో రెండవ సాధారణ ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. 17వ వార్డును ఏకగ్రీవంగా ప్రకటించిన తీరు తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పస్తం మల్లమ్మ చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, అనంతరం జరిగిన ఆత్మహత్యా యత్నం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.



### డబ్బుల ఆరోపణలు,అపనిందలతో మానసిక క్షోభ...

నామినేషన్ ఉపసంహరణ వెనుక డబ్బుల లావాదేవీలు జరిగాయని ప్రత్యర్థులు, కొందరు పార్టీ కార్యకర్తలు ఆరోపణలు చేయడంతో పాటు కాలనీ వాసుల నుంచి మల్లమ్మ తీవ్ర అపనిందలను ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలతో మానసికంగా కుంగిపోయిన ఆమె బుధవారం ఇంట్లోనే వీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే అప్రమత్తమైన కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు ఆమెను కాపాడటంతో పెను విషాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం మల్లమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని పోలీసులు వెల్లడించారు.

### ఓటు హక్కు హరింపు పై ప్రజాగ్రహం....

17వ వార్డును అక్రమంగా ఏకగ్రీవంగా ప్రకటించడం ద్వారా తమ ఓటు హక్కును హరించారని ఆరోపిస్తూ బుధవారం పెద్ద సంఖ్యలో ఓటర్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ప్రజల ఓటు లేకుండా పాలకులను నిర్ణయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు మండిపడ్డారు. ఇతర వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా, తమ వార్డుకు మాత్రమే ఏకగ్రీవం వర్తింపజేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఓటర్లు ఆరోపించారు. ఓటు హక్కు ఇవ్వకపోతే తమను చనిపోయిన వారిగా పరిగణించాలని, మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ ఓ కాలనీవాసి మున్సిపల్ కార్యాలయం గేటు ఎదుట భీష్మించి కూర్చోవడం ఉద్రిక్తతకు దారితీసింది.

### పోలీసుల రంగప్రవేశం ,ఉద్రిక్తత ...

మున్సిపల్ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు భారీ బందోబస్తుతో అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఎన్నికల ప్రక్రియపై అధికారుల వైఖరిని స్పష్టంచేయాలని ఓటర్లు డిమాండ్ చేస్తున్నారు.

### ఎన్నికల కమిషన్ దృష్టికి వెళ్లనున్న వ్యవహారం...

17వ వార్డులో జరిగిన పరిణామాలపై జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు. అవసరమైతే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కూడా ఆశ్రయిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్‌తో యువకుడి విషాద మృతి

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 04 (ప్రభాత వార్త):**



అడివెంల గ్రామంలో కరెంట్ షాక్‌తో రైతు మరణించిన ఘటన మనసులను కలిచివేసింది. సూర్యాపేట మండలం కాసారబాద గ్రామానికి చెందిన వంతం నాగరాజు (32) బుధవారం దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు.గత కొన్ని రోజులుగా నాగరాజు తన బంధువుల ఇంటిలో అడివెంల గ్రామంలో ఉండి, స్థానిక రైతుల భూములు కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ పనులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ తీగను తాకడంతో బలమైన కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అపస్మారక స్థితిలో పడిపోవడంతో అత్యవసరంగా ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ విషాద ఘటనతో కుటుంబంలో, గ్రామంలో తీవ్ర వేదన నెలకొంది. అర్వపల్లి ఎస్ఐ సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## కెమికల్ వాటర్ సేవించిన వ్యక్తి మృతి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం ఎలగిరి గ్రామంలో వాటర్ బాటిల్ అనుకొని కెమికల్ సేవించిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కైతపురం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి (43) ఖాళీ సమయంలో ఎల్లగిరి గ్రామంలోని కోళ్ల ఫారాల్లో విధులు నిర్వహించేవాడు. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి కోళ్లఫారాలకు పనుల నిమిత్తం వెళ్ళాడు. బుధవారం తెల్లవారుజామున నిద్రలేచి వాటర్ బాటిల్ అనుకొని సమీపంలో ఉన్న సర్మోలిన్ అని కెమికల్ ను సేవించారు. కొద్దిసేపటి తర్వాత కడుపులో తీవ్రమైన మంటలతో ఇబ్బంది పడుతుడగా పక్కనే ఉన్న సహ ఉద్యోగాలు చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతుడి అన్న కొడుకు గుడ్డేటి లవ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ మాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్ధరాత్రి విద్యార్థి నాయకుల అరెస్టులు

## నిరసన తెలిపిన విద్యార్థులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04**



మహాత్మాగాంధీ యూనివర్సిటీలో అర్ధరాత్రి సమయంలో విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ప్రకటన చేయకపోయినా, తెల్లవారుజామున రాత్రి మూడు గంటల సమయంలో హాస్టళ్లలోకి వెళ్లి విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విద్యార్థి వర్గాలు మండిపడుతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రజల మధ్యకు రావాల్సిన నాయకుడు పోలీసు బలగాల అండతో పర్యటనలు నిర్వహించడం,ఆయనకు విద్యార్థి ఉద్యమాలపై ఉన్న భయాన్ని చూపిస్తోందని విమర్శించారు.ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి అక్రమ అరెస్టులు చేయడం సరైన విధానం కాదని, ఇలాంటి చర్యలతో విద్యార్థి ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల అభిప్రాయాలు, నిరసనలు ప్రజాస్వామ్యంలో భాగమని, వాటిని అణచివేయాలని చూసిన నాయకత్వాలు చరిత్రలో నిలవలేదని హెచ్చరించారు. సంభాషణకు బదులుగా నిర్బంధాన్ని ఎంచుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు.అరెస్టు చేసిన వారిలో యూనివర్సిటీ బిఆర్ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్, ఏబీవీపీ అధ్యక్షుడు హనుమాన్ చారి, ఎస్ఎఫ్ఐ నాయకుడు కర్రెం రవికుమార్ తదితరులు ఉన్నారు.

# గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య

**కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త,**



గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్త నాగరాజు(29) వృత్తి రీత్యా తాపీ మేస్త్రి. మూడు సంవత్సరాల క్రితం మండలం లోని పేరిందేవిగూడెం గ్రామానికి చెందిన బొప్పని సూరయ్య కుమార్తె రాజేశ్వరితో వివాహం జరిగింది. గత కొంత కాలంగా నాగరాజు తాగుడుకు బానిసై పనికి వెళ్లడం మానేశాడు. కూలీ పనికి వెళ్లకపోతే ఇల్లు ఎట్లా గడుస్తుందని భార్య రాజేశ్వరి అడిగినా నాగరాజులో మార్పురాలేదు. రాజేశ్వరి నాలుగు రోజుల క్రితం కుమార్తెను తీసుకుని తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన నాగరాజు గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి శవానికి పంచనామా చేసి పోస్టు మార్టం కోసం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు మృతుడి తండ్రి నర్సింహ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మునుగోటి రవీందర్ తెలిపారు.

# జీవన విధానంలో జాగ్రత్తలతో క్యాన్సర్ నివారణకు మార్గాలు

## ఎం జి యు క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో వక్తలు.

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04** జీవన విధానంలో తగు జాగ్రత్తలు, తొలి దశలో గుర్తింపు క్యాన్సర్ నివారణకు మార్గాలు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ ఎంతో ముఖ్యమైన మరియు అవసరమైన హెచ్‌పీవీ టీకా అవగాహన కార్యక్రమం కోసం సమావేశం కావడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. పి పి టి ప్రజెంటేషన్ ద్వారా హెచ్ పి వి వైరస్ వల్ల ముఖ్యంగా మహిళలు గర్భాశయ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు కలగవచ్చునని తెలిపారు. సరైన సమయంలో టీకా తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను ముందుగానే నివారించ వచ్చున్నారు.మరొక ముఖ్య అతిథి డాక్టర్ వసంతకుమారి మాట్లాడుతూ హెచ్ వి పి టీకా ప్రాధాన్యత అవసరము మరియు దాని ప్రయోజనాలపై విలువైన సమాచారం అందించారు.దీని ద్వారా మనం మాత్రమే కాకుండా మన కుటుంబ సభ్యులు,సమాజంలో ఇతరులు కూడా అవగాహన కల్పించే బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూజీసీబీఎం ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, లైన్స్ క్లబ్ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరోసారి మోసపూరిత హామీలతో కాంగ్రెస్ వస్తుంది

**చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి మోసపూరిత హామీలతో మున్సిపల్ ఎలక్షన్లలో గెలవడానికి సిద్ధమైనదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఆయన చిట్యాల లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా రెండు సంవత్సరాల లో చిట్యాల మున్సిపాలిటీకి వచ్చిన నిధులు సున్నా అని, గతంలో మంజూరు చేసిన పనులకే శంకుస్థాపనలు చేశారని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభ్యర్థులు గెలవడం పక్క అని అన్నారు. బుధవారం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వివిధ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## కోదాడ మున్సిపల్ ఎన్నికలను రద్దు చేయాలి...

**•• బీఆర్ఎస్ అభ్యర్థులను భయబ్రాంతులకు గురిచేసి ఏకగ్రీవాలు.**

**... ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ధర్నా.**



**. కోదాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పాలనలో కోదాడ కు చేసిన అభివృద్ధి పేరుతో ఓటు అడిగే దమ్ములేకనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థులను భయబ్రాంతులకు గురిచేసి ఏకగ్రీవాలు చేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగిస్తున్న అక్రమ, అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం రాత్రి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోదాడ మున్సిపాలిటీకి సంబంధించిన మొత్తం 35 వార్డులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థులను ఎంపిక చేసి, వారికి బీ-ఫారమ్‌లు అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రజాస్వామ్య విరుద్ధ మార్గాలను ఎంచుకొని, బీఆర్ఎస్ అభ్యర్థులను భయబ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులు, ప్రలోభాలతో ఏకగ్రీవాలు సాధించేందుకు కుట్రలు పన్నారన్నారు. 11వ వార్డులో బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థి శ్రీ డి. గీత సత్య ప్రసాద్ ని గత వారం రోజులుగా తీవ్రంగా బెదిరించి, చివరకు కిడ్నాప్ చేసి నామినేషన్ ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేయడం అత్యంత దారుణమైన చర్య అని అన్నారు. అంతేకాకుండా అదే వార్డులో హిందూ మహిళా అభ్యర్థి మామిడి దివ్యశ్రీ ని కూడా ప్రలోభాలకు లోనుచేసి, ఒక హిందూ మహిళకు ముస్లిం బురఖా ధరింపజేసి నామినేషన్ ఉపసంహరణ చేయించడం ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఘోర దాడిగా బీఆర్ఎస్ భావిస్తోందనారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎన్నికల అధికారులు తమ బాధ్యతలను విస్మరించి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలికిన తీరు తీవ్ర అనుమానాలకు దారి తీస్తోందన్నారు. ఫలితంగా 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఏకగ్రీవంగా గెలుపు కల్పించారు. ఇదే తరహాలో 21వ మరియు 31వ వార్డుల్లో కూడా ఇతర పార్టీల అభ్యర్థులను భయబ్రాంతులకు గురిచేసి, బెదిరింపులు, ప్రలోభాల ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏకగ్రీవ ఎన్నికలు నిర్వహించారు. కాగా పట్టణ ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు నిర్వహిస్తూ, తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడం గమనార్హం. ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమీషనర్, రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ, రాష్ట్ర డీజిపి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కోదాడ మున్సిపాలిటీలో జరిగిన ఈ అప్రజాస్వామిక ఎన్నికలను తక్షణమే రద్దు చేసి, పూర్తిస్థాయి భద్రతతో, శాంతియుత వాతావరణంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కొమరబండ 11 వ వార్డు అభ్యర్థి ప్రసాద్ ను కిడ్నాప్ చేశారంటూ బుధవారం మల్లయ్య యాదవ్ మున్సిపల్ ఎన్నికల కోదాడ ఇంచార్జ్ బూడిద బిక్షమయ్య గౌడ్ తో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## చక్కగా చదవండి బహుమతి పొందండి

**అనంతగిరి ఫిబ్రవరి 04 ప్రభాత వార్త:**

చక్కగా చదవండి మనీ ప్రైస్ గెలుచుకోండని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ డివో నూకపంగు ఈదయ్య అన్నారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల త్రిపురవరం పాలవరం వాయిలసింగవరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న చదువుకో తెలంగాణ పదవ తరగతి పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డివో నూకపంగు ఈదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చాలా చక్కని అవకాశం అని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలములో ఫస్ట్ వచ్చినట్లయితే పదివేల రూపాయలు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నట్లయితే లక్ష రూపాయలు జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్లయితే రెండు లక్షల రూపాయలు రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉన్నట్లయితే 3 లక్షల రూపాయలు రాష్ట్ర లో ప్రథమ స్థానంలో ఉన్నట్లయితే 5 లక్షల రూపాయలు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ద్వారా నగదు ప్రోత్సాహకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీరి వెంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీమ ప్రవీణ్ కుమార్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో పారిశుద్ధ్య పనులు

**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం గ్రామంలో సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు బుధవారం చేపట్టారు. దెబ్బతిన్న మురుగు కాలువల మరమ్మతులు చేపట్టారు. మురుగునీరు నిల్వ ఉండటంతో శుభ్రం చేయించారు. కాల్వల్లో నీరు సక్రమంగా పోయేలా చర్యలు తీసుకున్నారు. అవసరమైన వీధుల్లో కొత్తగా మురుగు కాలువలను నిర్మించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగార్జున వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 14 వ వార్డులో సమస్యలు పరిశీలిస్తున్న కార్యదర్శి



**మునగాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలో 14 వ వార్డు సభ్యులు దేవరం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వార్డులో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల మౌలిక సదుపాయాల కోసం తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. పారిశుధ్య పనుల విషయం లో నిత్యం ప్రణాళికతో కామాటీలతో పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈ సమస్య ఉన్నప్పటికీ నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ 4 పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం సమాచారాన్ని తెలుసుకున్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారాన్ని పౌష్టికాహారాన్ని గర్భిణీలకు బాలింతలకు సున్నా నుండి ఐదు లోపు పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, వల్లోజు వసంత కుమార్, అంగన్వాడి టీచర్ సంధ్యారాణి, ఆయా రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

**కోదాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో గల కొమరబండ గ్రామంలో 11 వార్డు ను ఎలా ఏకగ్రీవం చేస్తారని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి రాస్తారోకో చేస్తూ వచ్చి పోయే వాహనాలకు ఆటంకపరిచడం, ఎంత నచ్చ చెప్పినా వినకుండా సుమారు ఒక అరగంట సేపు రోడ్డు పై బైటాయించి వాహనాలను ఆటంకపరిచిన విషయంలో గ్రామానికి చెందిన 18 మంది పై ఎలెక్షన్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ ఎలెక్షన్ ల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అల్లర్లు సృష్టించినా, గొడవలు పడినా, వాట్సప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే విధంగా స్టేటస్లు పెట్టినా అట్టి వ్యక్తుల పై ఎలెక్షన్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్య తీసుకోబడుతుందన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో అన్నదానం

**మునగాల ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**



మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామం షేక్ మాహిరుద్దీన్ జ్ఞాపకార్థం ముకుందాపురం అనాధ వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నిర్వాహకులు మాట్లాడుతూ అనాధలకు సహాయ సహకారాలు అందించడంలో ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. దిక్కులేని వృద్ధులకు ఆశ్రమం ఇచ్చి వారిని సాకే విధంగా చర్యలు తీసుకోవడం నిర్వాహలకు అభినందనలు తెలిపారు. తమ వంతుగా ఆశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమ నిరవకురాలు నాగిరెడ్డి విజయమ్మ. షేక్ ఖాదర్. షేక్ నాగుల్ మీరా, షేక్ షఫద్దీన్ ,షేక్ రఫీ,పాతకోట్ల నాగరాజు. కొత్తపల్లి అంజయ్య. లంజపల్లి శ్రీను శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కోదాడ మున్సిపల్ బరిలో 127 మంది... మూడు వార్డులలో ఏకగ్రీవం....





**కోదాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

కోదాడ పురపాలక ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థుల జాబితా ను ఎన్నికల అధికారులు మంగళవారం ప్రకటించారు. మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డులకు గాను 3 వార్డులు ఏకగ్రీవం కాగా 32 వార్డుల్లో అన్ని పార్టీలు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 125 మంది బడిలో ఉన్నారు. 11వ వార్డు అభ్యర్థి దేవరపల్లి మల్లేశ్వరి, 21 వ వార్డు అభ్యర్థి కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, 31 వార్డు అభ్యర్థి ఎర్నేని కుసుమకుమారి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా 33 నామినేషన్ దాఖలు కాగా స్క్రూటీ అనంతరం 246 మంది నామినేషన్లు అధికారులు ప్రకటించారు. మంగళవారం ఉపసంహరణకు చివరి తేదీ కావడంతో 116 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీదారుల సంఖ్య 127 కు తగ్గింది. అత్యధికంగా 26వ వార్డులో ఏడుగురు, 27 వ వార్డులో పదిమంది పోటీలో ఉన్నారు.

## పరిశుభ్రత అందరి బాధ్యత

**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

:గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని చెలక బజార్ బిసి కాలనీలో తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలపడంతో వెంటనే స్పందించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు బుధవారం పబ్లిక్ ట్యాప్ ను ఏర్పాటు చేసి అక్కడున్న ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేశారు. మంచి నీటిని వృధాగా పోనివ్వకుండా హౌస్ నిండిన వెంటనే మూతలు పెట్టాలని కోరారు. పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఇంటి ముందు ఉన్న మురికి కాలువలోకి, బహిరంగ ప్రదేశాలలో రోడ్ల పైన చెత్తాచెదారం, ప్లాస్టిక్ సంచులు, ఇతర వ్యర్థాలు, వెయ్యరాదని కోరారు. గ్రామ పరిశుభ్రత ,అభివృద్ధి అందరి బాధ్యత అనే నినాదంతో గ్రామంలో పారిశుద్ధం, అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో దాతల సహకారం కావాలని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డ్ సభ్యులు దున్న శ్రీకాంత్, కాసాని మాదవి, గోపినాథ్ ,గ్రామస్తులు కాసాని వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కందుల సామెల్ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి,నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మృతుని పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి,పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించేంత వరకు పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేశాడని, గ్రామం ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు విజయరామారావు,షేక్ మోలానా, దాసరి రవి, సంపతి శ్రీరాములు,గుండోజు శ్రీను,ఆవుల వెంకన్న,అల్లి వెంకన్న,పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు గుర్తించిన కేంద్రాలు

ఎన్నికల అధికారి, కమిషనర్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:**

హాలియా మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న రెండవ సాధారణ పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికలకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అసిస్టెంట్ ఎన్నికల అధికారి స్థానిక కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ అదేవిధంగా పోలింగ్ రోజున తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ అనంతరం పోలీస్ బందోబస్తు నడుమ కౌంటర్ సెంటర్, శాశ్వత స్ట్రాంగ్ రూమ్ అవంతిపురం మార్కెట్ యార్డ్ మిర్యాలగూడకు తరలించనున్నట్లు తెలిపారు. హాలియా మున్సిపాలిటీలోని 1వ 7వ, 8వ వార్డుకు చెందిన ఓటర్లు హాలియా హైస్కూల్లో, 2వ వార్డుకు చెందిన ఓటర్లు హాలియాలోని ఎం ఆర్ సి ప్రైమరీ పాఠశాలలో, 3వ వార్డుకు చెందిన ఓటరు హాలియా ఎంఆర్సి ప్రైమరీ హై స్కూల్ లోని 3, 4 గదులో, 4వ, 5వ వార్డుకు చెందిన ఓటర్లు నిర్మల స్కూల్లో, 6వ వార్డుకు చెందిన ఓటర్లు ఎస్సీ కాలనీలోని ప్రైమరీ స్కూల్లో, 9వ వార్డుకు చెందిన ఓటర్లు ఉర్దూ మీడియం స్కూల్లో, 11, 12 వార్డులకు చెందిన ఓటర్లు అనుముల లోనే ప్రైమరీ స్కూల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.






## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**త్రిపురారం,ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:**

పశుగణాభివృద్ధి సంస్థ !! పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోపాలమిత్ర ఉచితపశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని అంజనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకలమద్ది శశికళ అన్నారు. బుధవారం మండలంలోని రాగడప గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ షేక్ సఫియా బేగం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు, జీవాలకు సోకే వివిధ రకాల వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి చికిత్స అందించడం ద్వారా వాటి ని కాపాడుకోవడంతో పాటు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో 52 గేదెలకు కొన్ని రకాల వ్యాధులను గుర్తించి చికిత్స అందించడంతోపాటు 38 దూ డలకు నట్టల నివారణ మందులు తా పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలకొండ వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రలు అమర్ సింగ్, ప్రభాకర్,సందీప్ తదితరులున్నారు.

## ఘనంగా మారేపల్లి లో వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:**

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి విమాన రథోత్సవాన్ని గ్రామ పురవీధుల్లో శోభయానంగా భారీగా తరలి వచ్చిన భక్తుల నడుమ కొనసాగింది. యాగ్నిక స్వాములు కృష్ణ చైతన్య బృందావనం, దేవాలయ అర్చకులు ఎస్బి శేషాచార్యులు ఆధ్వర్యంలో రథోత్సవం కొనసాగగా కార్యక్రమంలో సర్పంచ్ వడ్డగోని సరస్వతి లక్ష్మయ్య, ఈవో అంబటి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ గండికోట సతీష్, మాజీ చైర్మన్లు తిరుమల వెంకటాచార్యులు, మెండే కొండలు, గడిద శ్రీకాంత్ , మట్టపల్లి వెంకన్న, గడిద సీనయ్య, గ్రామ కార్యదర్శి పెరుమాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాది స్వప్న హత్య అత్యంత హేయమైన చర్య

**గుర్రంపోడు ( నల్లగొండ), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్నను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో అత్యంత పాశవికంగా, అమానుషంగా హత్య చేయడం నాగరిక సమాజాన్ని తలదించుకునే అత్యంత హేయమైన చర్య అని పీపుల్స్ సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు దర్శనం నర్సింహ, కార్యదర్శిగండూరి వెంకటేశ్వర్లుతీవ్రంగా ఖండించారు.ఒక మహిళా న్యాయవాదిపై ఈ విధమైన హింస జరగడం అత్యంత బాధాకరమని, ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సమస్త న్యాయవాద వృత్తిపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా పి ఎస్ జె ఎఫ్ అభిప్రాయపడుతున్నది. న్యాయవాదులకే భద్రత లేకపోతే న్యాయవ్యవస్థ మరియు ప్రజాస్వామ్యం రెండూ తీవ్రమైన ప్రమాదంలో పడతాయని ఫోరం హెచ్చరిస్తున్నది.స్వప్న మృతికి పి ఎస్ జె ఎఫ్ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు తన సానుభూతిని ప్రకటిస్తున్నది. రాష్ట్రంలో గతంలో కూడా న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని, ప్రభుత్వం ఈ విషయంలో తీవ్ర నిరక్ష ్యర్లం వహిస్తోందని ఫోరం ఆందోళన వ్యక్తం చేసింది.స్వప్న హత్యలో పాలుపంచుకున్న నిందితులందరినీ తక్షణమే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని పిఎస్జెఎఫ్ డిమాండ్ చేస్తున్నది. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి దోషులకు కఠినమైన శిక్ష పడేలా చూడాలని కోరుతున్నది. అలాగే రాష్ట్రంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు 'న్యాయవాదుల రక్షణ చట్టం'ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేసింది.అదేవిధంగా స్వప్న కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## 6వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:**

సీఎం కప్ 2025 క్రీడోత్సవాల్లో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ఈనెల 6వ తేదీ నుంచి హాలియాలోని భారతీయ సార్వత్రిక విద్యాలయంలో నిర్వహించనున్నట్లు అనుముల మండల ఎంపీడీవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగిన క్రీడల్లో గెలుపొంది ఎంపికైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నట్లు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో పాల్గొను క్రీడాకారులు ఈనెల ఆరవ తేదీన ఉదయం 9 గంటల వరకు క్రీడా స్థలానికి చేరుకోవాలని మిగతా వివరాలకు జడ్పీహెచ్ఎస్ హాలియా పీడీ వెంకటరామిరెడ్డి 9440 18112 నెంబర్ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తా.

**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కందుకూరి లక్ష్మయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మూడో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా వీధులలో అన్ని బజార్లను సిసి రోడ్లుగా మార్చి ఏ వీధికి వెళ్ళిన సిసి రోడ్లే దర్శనం ఇచ్చే విధంగా చేస్తానన్నారు సిసి రోడ్లతో పాటు అన్ని వీధులలో డ్రైనేజీలు ఏర్పాటు చేపిస్తానని ఆయన చెప్పారు

## స్వచ్ఛంద కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. కృష్ణయ్య

**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



. తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో నర్సరీలో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని సర్పంచి బోయపల్లి కృష్ణయ్య బుధవారం ప్రారంభించారు. నర్సరీలో చుట్టుపక్కల చెట్లను స్వచ్ఛందంగా క్లీన్ చేశారు అలాగే ఉపాధి హామీ పని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు ఉపాధితో లబ్ధి పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, చెరుకు సోమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణ నర్సిరెడ్డి, ఏడవ వార్డుకు చెందిన చిట్టిపోలు నాగార్జునలు బుధవారం కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డిలు బిఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రీ క్కల ఇంద్రసేనారెడ్డి, సాదం సంపత్ కుమార్, వడ్డే సతీష్ రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, చెన్నూ సుందర్ రెడ్డి, వర్ర వెంకటరెడ్డి, పొదిల శ్రీనివాస్, కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, చిట్టిపోలు శ్రీనివాసులు, కూరాకుల రవి, రావులపాటి ఎల్లయ్య, మధుసూదనాచారి, రీక్కల అచ్చిరెడ్డి, జింకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం.

**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**

తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, స్థానిక మునిసిపాలిటీ కేంద్రంలో క్యాన్సర్ బారిన పడిన వారికి లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ జన్మదిన సందర్భంగా, ఒక నెల కు సరిపడ నిత్యావసర సరుకులను జలగం రామచంద్రన్ గౌడ్ ఆర్థిక సహాయంతో పంపిణీ చేశారు . క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గుండాల మురళీధర్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్లబ్ సెక్రటరీ లయన్ డాక్టర్ రమేష్ నాయక్ , క్లబ్ ట్రెజరర్ లయన్ బొడ్డు సుందర్ లయన్ రామచంద్రన్ గౌడ్ లయన్ లక్ష్మణ్ లయన్ సోమేశ్ ,లయన్ కృష్ణమాచారి ,లయన్ చింతకింది మురళీధర్ లయన్ బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## బాలెముల సోమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**

బాలెముల సోమయ్య ఇటీవల కాలంలో అకాల మరణం చెందాడు విషయం తెలుసుకున్న వారి కుమారుని ప్రశాంత్ నాన్నగారు బాలెంల సోమయ్య మరణించడం జరిగింది అది తెలుసుకొని టెన్త్ క్లాస్ 2011 2012 బ్యాచ్ తరుపున మా వంతుగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఇదే కాకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.

# అంతరిక్షాన్ని నడిపేది కూడా ఆడపిల్లలే : ఆర్డీవో శ్రీదేవి

**చింతపల్లి, ఫిబ్రవరి 04 ప్రభాతవా**

మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు కాంపిటేషన్ పుస్తకాలు అందజేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ఒకప్పుడు వంటగదికే పరిమితం చేసిన సమాజంలో నేడు అదే ఆడపిల్లలు ఆకాశాన్ని దాటి అంతరిక్షాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. చదువు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతూ అంతరిక్ష పరిశోధనల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాకెట్ ప్రయోగాల నుంచి ఉపగ్రహాల నియంత్రణ వరకూ, మిషన్ డిజైన్ నుంచి డేటా విశ్లేషణ వరకు ప్రతి దశలో



మహిళా శాస్త్రవేత్తలు ముందుండి నడిపిస్తున్నారని గుర్తు చేశారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం దేశానికి గర్వకారణమని, చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రతిష్టాత్మక మిషన్లలో మహిళల పాత్ర చరిత్ర సృష్టించిందని తెలిపారు. ఆడపిల్లలు బలహీనులనే అపోహలను చెరిపివేసి, ఆకాశమే హద్దు కాదని నిరూపించుకోవాలని విద్యార్థినులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. చదువుతో ఒక కుటుంబమే కాదు, ఒక దేశమే ఎదుగుతుందనే నినాదానికి నిదర్శనంగా విద్యార్థినులు ఎదగాలని సూచించారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు, ప్రభుత్వ పాఠశాలల నుంచి అత్యున్నత పరిశోధన కేంద్రాల వరకూ మహిళలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్రిగూడలో 40 మంది విద్యార్థులకు పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండురంగారావు కాంపిటేషన్ పుస్తకాలను అందజేశారు.




# చండూరు మున్సిపల్ పీఠం బిఆర్ఎస్‌దే...

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న మునుగోడు నియోజకవర్గ, చండూరు మున్సిపాలిటి అభివృద్ధి శూన్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన చండూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్వే రిపోర్టులు అన్ని బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని అందుకే రెండు ఎక్స్ ఆఫీసియో ఓట్లు చండూరులో పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభ్యర్థులను ప్రచారం చేయకుండా బెదిరింపులకు గురించేస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. రాని మంత్రి పదవికోసం పదేపదే పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిపదవి వస్తే మేం హర్షం వ్యక్తం చేస్తామని అంటూనే, అప్పటి వరకు నియోజక వర్గంలో అభివృద్ధిని ఆపొద్దని కోరారు. మేము మంజూరు చేయించిన నిధులల్లో ఇంకా 6 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే ఖర్చు చేయలేకపోతున్నారని, ఆయనకు అవగాహన రాహిత్యంవల్ల చండూరులోని డబల్‌రోడ్డు అస్తవ్యస్తంగా తయారయిందని అన్నారు. ఒకసారి అధికారులతో రివ్యూ పెడితే పనులన్నీ పూర్తి అయితాయి కానీ దానిపై దృష్టి పెట్టడం లేదని, భజనపరులను వెంబటేసుకొని ఆయన భజనకే తప్ప మునుగోడు అభివృద్ధిపై ఆయనకు ధ్యాస లేదని విమర్శించారు. చేతగాని ఎమ్మెల్యేను గెలిపించుకున్నామని చండూరు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. గతంలో మేము పనులు చేసుకుంటూ పోతే ఇప్పుడు ఎమ్మెల్యే ప్రతీకార రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతున్నామని, కాంగ్రెస్ పైసలను నమ్ముకుందని మేము మాత్రం ప్రజలను



నమ్ముకున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్‌ను ఓడించి బిఆర్ఎస్ కౌన్సిలర్లను గెలిపించాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీలోరి ఒకటో వార్డు, మూడో వార్డులో వివిధ పార్టీలనుంచి 60 మంది నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్ గౌడ్, గోపిడి వెంకట్‌రెడ్డి, చొప్పరి దశరథ, సామ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



**చండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో 1వవార్డులో తేలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మొగుదాల ప్రవీణ్ గౌడ్, ఉంగరాల అనిల్, పెంబల్ల గణేష్, గంట నితిన్, వంగూరి సాయిలు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని గెలిపిస్తాయని అన్నారు. ఒకటో వార్డులో అభివృద్ధి తన కర్తవ్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. మాకు ఆదాయం పైరవీలు వద్దు అభివృద్ధి అని, ముఖ్యంగా వార్డును అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, కొలుగూరి రాంగోపాల్, తేలుకుంట్ల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తాను.. ఆశీర్వదించండి.....

**చండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడి శ్రీనివాసులు బుధవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారం నిర్వహిస్తూ, చెయ్యి గుర్తుపై ఓటు వేసి 6వవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడి శ్రీనివాసులు తనను గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పున్న సైదులు కర్నాటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్, యువజన విభాగం మండల అధ్యక్షులు, చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్‌లు అన్నారు. బుధవారం ఆయనను ముందస్తు ఎస్ఐ అరెస్టు చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని , అక్రమ అరెస్టులు ఆపి అభివృద్ధి చేయాలని కోరారు. రైతులకు రైతు బంధు అందించాలని డిమాండ్ చేశారు. యూరియా ఇబ్బందులను తొలగించాలని కోరారు. వారి వెంట గురికుంట తండ సర్పంష్ రామావత్ దీప్ల నాయక్, గుమ్మడివెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన రాజలింగం పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలి

**చింతపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

చింతపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు (మోడల్ స్కూల్) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అమ్తుల్ జమల్ అస్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికిగాను 6వ తరగతిలో 100సీట్లు, 7వ తరగతి నుండి పదవ తరగతివరకు ఖాళీగాఉన్న సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్షద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల28వ తేదీలోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, ఎప్రిల్ 19న ప్రవేశపరీక్ష ఉంటుందని అన్నారు.

# మహిళా సమైక్య సంఘ భవనం ప్రారంభం..

:మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణనికి బుధవారం గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ భూమిపూజ చేసి పనులను ఆయన ప్రారంభించారు. మహిళా సాధికారికతే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వినయ్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజు, వార్డ్ సభ్యులు మద్దెల మహేష్, గడిగా రాజు పాల్గొన్నారు.

# 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**చింతపల్లి. ఫిబ్రవరి, ఫిబ్రవరి 04 ప్రభాతవా**

చ్రింతపల్లి మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మర్రిగూడ, శివన్నగూడ సెక్టార్లకు చెందిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు గారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య మాట్లాడుతూ.. దేశంలో కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌తో పాటు విద్యుత్ సవరణ చట్టాన్ని కూడా రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు, శ్రమజీవులు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శ్రమజీవి మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, వేతనాల్లో సమానత్వం, ప్రస్తుత సెలవుల హక్కులు వంటి అంశాలను కొత్త కోడ్స్ బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. 100 సంవత్సరాలుగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను తొలగించి, 2025లో నాలుగు చట్టాలను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మిక హక్కులను కాపాడాలని, కనీస వేతనం నెలకు రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో కార్పొరేట్లకు కాదు, కార్మికులకు న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పోలే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా పూదరి ధనంజన్

**చింతపల్లి, ఫిబ్రవరి 04 ప్రభాతవా**



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నాంపల్లి మండలానికి చెందిన పూదరి ధనంజన్ ను మునుగోడు నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన నియోజకవర్గ ఇన్‌చార్జి పూదరి ధనంజన్ మాట్లాడుతూ, బహుజన రాజ్యం సాధన కోసం తన వంతు బాధ్యతగా అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా బహుజన్ రాజ్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన జోనల్ ఇన్‌చార్జి బొడ్డు కిరణ్, జిల్లా అధ్యక్షులు రవిశంకర్, అలాగే మునుగోడు నియోజకవర్గ సీనియర్ నాయకులు స్వామాట్ కిరణ్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాస్ చంద్రబోస్, నాయకులు సాయి తేజ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖుదాబక్షపల్లి గ్రామంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**చింతపల్లి, ఫిబ్రవరి 04ప్రభాతవా**

ఖుదాబక్షపల్లి గ్రామంలో బెతెల్ ట్యూషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్సిళ్లు, ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గిరీష్ పార్వతమ్మ , నూతనంగా ఎన్నికైన రెండో వార్డు సభ్యుడు మైలారపు రాజు , ఏడో వార్డు సభ్యుడు మేతరి యాదయ్య , అలాగే సత్తయ్య, సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ట్యూషన్ టీచర్స్ బూడిద కృష్ణయ్య , బూడిద జ్యోతి , బూడిద పుష్పలత , బూడిద జీవన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా స్వామివారి గ్రామోత్సవం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04





జిల్లాలో ప్రసిద్ధమైనటువంటి హరిహర క్షేత్రం నార్కెట్పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. నిత్యం వేద పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణం లో ఉన్నటువంటి క్షేత్రంలో బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం ఉదయం ప్రాతః కాలంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేతుడైనటు వంటి వారిజాల వేణుగోపాల స్వామి సన్నిధిలో హోమము, బలిహరణ వేదమంత్రోచ్ఛరణం మధ్య నిర్వహించారు. అనంతరం శ్రీవారిజాల వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గోపలాయపల్లి గ్రామంలో స్వామివారి గ్రామోత్సవం ( స్వామివారి ఊరేగింపు కార్యక్రమం) ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు శ్రీ స్వామి అమ్మవార్లు తమ గ్రామంలో వేంచేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికారు. స్వామివారి ప్రధానికి హారతులతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్లు దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు కొండపై ఉన్న స్వామి తమకై దిగి వచ్చాడని ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి చిట్టెడి వెంకటరెడ్డి అది కారులు, గ్రామ సర్పంచ్ మచ్చ ముత్యాలు జయసుధ, ఉపసర్పంచ్ అరిగెల మమత నరసింహ, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, వార్డు మెంబర్లు దేశ గాని రమేష్, గోసుల సుదర్శన్,గోసుల చిన్న భద్రాచలం శోభ ,వేణు, మాజీ వార్డ్ నెంబర్ మచ్చ నరేష్,పల్లె కోటేష్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు యాగశాలలో పూర్ణాహుతి, స్వామి వారి పుష్కరిణిలో చక్రతీర్థం, దోపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని 09వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వేముల వీరేశం, విజయా డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎంఎల్ఏ వేముల వీరేశం ఈ సందర్భంగా అన్నారు. పార్టీ లో చేరిన వారిలో మేకల లింగస్వామి, దమ్మాల నరేందర్ రెడ్డి, మునుగోటి మహేష్, వెంకన్న, మచ్చగిరి, మధు, రవీంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రమణమ్మ, పుష్పమ్మ, అండాలు, ఉప్పమ్మ, శంకరమ్మ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పాటి నర్సిరెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్, గుండెబోయిన సైదులు, మెట్టు మనోహర్ తదితరులు ఉన్నారు.

## హన్నూభాయ్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఘన నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మొహమ్మద్ హన్నూభాయ్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ చెరుకు మధుసూధన్ గౌడ్ హన్ను భాయ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ మోహీన్, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడు మొహమ్మద్ వాజీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## వైన్ షాపును తరలించాలని మహిళల వినతి

చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని 9వ వార్డులో నివాస గృహాల మధ్య గల వైన్ షాపును తరలించాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతిపత్రం అందజేశారు. వైన్ షాప్ కారణంగా ప్రశాంతత భంగం కలుగుతోందని, మహిళలు, పిల్లలకు అసౌకర్యం ఏర్పడుతోందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య ను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## వెంకటేశం మృతదేహానికి సర్పంచ్ కాటం నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సిలువేరు వెంకటేశం అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న ఆగ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వెంకటేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. వెంకటేశం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, పాకల నాగరాజు, ఏర్పుల నరసింహ, ఆనగంటి నరేష్ తదితరులున్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాలి

చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అభ్యర్థులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులకు ఐడెంటి కార్డులు, పోలింగ్ ఏజెంట్, కౌంటింగ్ ఏజెంట్లు వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి దగ్గర తీసుకోవాల్సి ఉదిగా అభ్యర్థులకు తెలిపారు. వెహికల్ పర్మిషన్ మున్సిపల్ కమిషనర్ వద్ద, మైక్ పెర్మిషన్ డిఎస్పి దగ్గర తీసుకోవాల్సి ఉదిగా కమిషనర్ తెలిపారు.ఈనెల 13న నల్లగొండలో ని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,మహిళా జూనియర్ కళాశాల నందు కౌంటింగ్ రూమ్ నెంబర్ 1001 ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు,ఏ ఆర్ ఓ లు,మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీ చేసిన వివిధ పార్టీలఅభ్యర్థులు పాల్గొన్నారు.

## శేఖర్ మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04



సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘోర రోడ్డు ప్రమాదం కారణంగా తిరిగిరాని లోకాలకు వెళ్లినటువంటి నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన బోడ శేఖర్ మృతదేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. శేఖర్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### శేఖర్ మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04** నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన బోడ శేఖర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతదేహానికి మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు యానాల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చాలు, నార్కెట్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, నాయకులు వేముల నరసింహ, బాణాల భాస్కర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి సందర్శించి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## నీలగిరి బాయ్స్ హాస్టల్ వార్డెన్ గా డా.షరీఫ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో చరిత్ర విభాగపు అధ్యాపకుడు డా.షరీఫ్ ను నీలగిరి బాయ్స్ హాస్టల్ కు వార్డెన్ గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాది కాలం పాటు డా.షరీఫ్ వార్డెన్గా సేవలు అందించనున్నారు. డా.షరీఫ్ నియామకం పట్ల అధికారులు,అధ్యాపకులు మరియు సహోద్యోగులు అభినందనలు తెలిపారు.



# శారీరక మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం

ఘనంగా సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం

ఎంఈఓ అంజయ్య





**చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:** శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు.గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను గుర్తించి, వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి మాత్రమే కాకుండా ప్రపంచ వేదికలపై నిలబెట్టాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఆలోచనతో సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత మత్తు పానీయాలకు అలవాటు పడకుండా, సోషల్ మీడియాకు దూరంగా ఉండి క్రీడల ద్వారా క్రమశిక్షణతో జీవితంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌ను అందరూ కలిసి విజయవంతంగా కొనసాగించాలని కోరారు. ఈ క్రీడలలో దేవరకొండ నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడాంశాల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు అనంత రెడ్డి , నరసింహా రావు, పద్మాచారి , దొంతం సంజీవ రెడ్డి,కుర్మేడు గ్రామ సర్పంచ్ చిన్నమ్మ లాలయ్య , ఉప సర్పంచ్ అనంత పవన్, మాజీ ఎంపీటీసీలు కుంభం శ్వేతా శ్రీశైలం , ఉప్పు శ్రీశైలం పీడీ లు చంద్రయ్య, జయమ్మ, ఎల్లయ్య, తస్లీమ్, రంగా నాయక్, ఆవుల శ్రీనివాస్, ఇద్దయ్య, రెహానా బేగం, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## కనగల్‌లో ఎన్జీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

**కనగల్ మండలం ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండ విద్యార్థిని విద్యార్థులు నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్3 మరియు యూనిట్5 ఆధ్వర్యంలో కనగల్లు గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం కావడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలకు పారిశుద్ధ్య కార్యక్రమాల పైన అంటువ్యాధుల పైన అవగాహన కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం యొక్క ప్రారంభ సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ.. మా గ్రామానికి నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు రావడం చాలా సంతోషకరమని వారు మా గ్రామంలోని ప్రజానీకాన్ని చైతన్య పరచాలని వివిధ కార్యక్రమాల పైన అవగాహన కల్పించాలని కోరారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ కోఆర్డినేటర్ ఎం వెంకటరమణారెడ్డి పాల్గొని విద్యార్థులకు శిబిరం పైన దిశా నిర్దేశం చేయడం జరిగింది. విద్యార్థులందరూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల వైస్



ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ఆర్గానిక్ ఫార్మింగ్ పైన అవగాహన కల్పించాలని కోరారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. మునిస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముందుండి సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాశాలకు పేరు తేవాలని సూచించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గారు సృజన కుమారి సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని నాగార్జున ప్రభుత్వ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ మరియు యూనిట్5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆది మల్లేష ముందుండి నడిపించారు. అదేవిధంగా కనగల్లు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ మరియు గ్రామ ఉపసర్పంచ్ చంద్రయ్య, గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే లక్ష్యం

...పంబలి మాలతీ వెంకటయ్య



**చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:** మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నాదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి మాలతీ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో మహిళ సమాఖ్య భవనము నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ఆమె ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని, మహిళ సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం యంత్రాంగం పని చేస్తోంది అనీ పేర్కొన్నారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వడ్లకొండ నర్సింహ, వార్డు మెంబర్లు రాశిక శివకృష్ణ, నక్క సంపూర్ణ శివ,బొడ్డుపల్లి వెంకటమ్మ రాములు,పల్లె నర్సింహ, గడిగంటి సంధ్య పాపారావు, వలబోతు కాశయ్య, నల్ల అనూష యాదగిరి, పిఆర్పిఈ వినయ్ కుమార్,కొడిదాల శ్రీను,మేకల వెంకటయ్య, పున్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,సన్నాయిల వెంకటయ్య, మహేష్, బొడ్డుపల్లి పరమేష్, వడ్లకొండ విజయ్ కుమార్,, వలబోతు యాదగిరి, ఆదినారాయణ, షేక్అబ్బాస్,గౌస్,చోటుమియా,ఎలిమినేటి శేఖర్,నల్ల రాములు, సత్తయ్య,రజిత శాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులు పారదర్శకంగా నిర్వహించాలి

**చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:** ఉపాధి హామీ పనులు నాణ్యతతో. పారదర్శకంగా చేపట్టాలని మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అన్నారు. బుధవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను, ఉపాధి హామీ కూలీలతో కలిసి,ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధి హామీపథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పనులను నాణ్యతతో. పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులతో అన్నారు.తదనంతరం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని,విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వడ్డించారు. విద్యార్థులకు పౌష్టికరమైన భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్స్, ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# నల్లగొండ వార్త

## ఎన్ జి కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆర్లాల బావి ప్రాంతంలో నెలకొల్పబడిన నిధి పివిసి పైపుల తయారీ పరిశ్రమను బుధవారం సందర్శించారు. ఈ క్షేత్రపర్యటనలో భాగంగా విద్యార్థులు పైపుల తయారీలో ఉన్న వివిధ దశలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ అధికారులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. తరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంతపరమైన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే లక్ష్యంతో ఈ పర్యటనను ఏర్పాటు చేశామని రసాయనశాస్త్ర విభాగం అధ్యక్షులు డా. అంతటి శ్రీనివాస్ అన్నారు. పరిశ్రమలో పనిచేసే సాంకేతిక నిపుణులు పైపుల తయారీ ప్రక్రియను వివరించారు. విద్యార్థులు రెసిన్ మరియు ఇతర రసాయనాలను ఏ నిష్పత్తిలో కలుపుతారో పరిశీలించారు. మిశ్రమం వేడి చేయబడి, మెషిన్ ద్వారా పైపు ఆకారాన్ని ఎలా పొందుతుందో ఉత్పాదక ప్రక్రియ చూశారు. తయారైన పైపుల దృఢత్వాన్ని, నాణ్యతను పరీక్షించే విధానాలను నిపుణులు వివరించారు. వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణానికి హాని కలగకుండా పరిశ్రమ తీసుకుంటున్న జాగ్రత్తల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన విద్యార్థులకు ఎంతో విజ్ఞానదాయకంగా ఉందని, పారిశ్రామిక రంగంపై అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి సందర్శనలు దోహదపడతాయని ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. క్షేత్రపర్యటనలో వైస్ ప్రిన్సిపాల్ డా పరంగి రవికుమార్, డా. వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు .

## యర్కల సంతోష్ గౌడ్ కుటుంబానికి గౌడ ఉద్యోగుల,యువత ఆర్థిక సహాయం

సంతోష్ గౌడ్ కుటుంబానికి రూ. 55 వేల ఆర్థిక సాయం



**కట్టంగూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త.** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యర్కల సంతోష్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో గౌడ ఆఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ, కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక సభ్యులు, కట్టంగూర్ గౌడ యువజన సంఘం సభ్యుల సహకారంతో సేకరించిన రూ. 55 వేల ఆర్థిక సహాయాన్ని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ జిల్లా కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లుగౌడ్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు యర్కల సత్తయ్యగౌడ్, గౌడ యువజన సంఘం నాయకులతో కలిసి బుధవారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టిన కట్టంగూర్ గౌడ ఐక్యవేదిక ఉద్యోగులను, కట్టంగూర్ గౌడ యువజన సంఘం సభ్యులను గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ జిల్లా కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు యర్కల సత్తయ్యగౌడ్, గౌడ సేవా సమితి నాయకులు చెనగోని శ్రీనివాస్ గౌడ్, గోపా జిల్లా జాయింట్ సెక్రెటరీ లు పెద్ది రమేష్ గౌడ్, పోగుల నగేష్ గౌడ్, గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు ఐతగోని లక్ష్మీ నారాయణగౌడ్, గౌడ యువజన సంఘం నాయకులు చౌగోని సైదులు గౌడ్, కుటుంబ సభ్యులు యర్కల వెంకన్న గౌడ్, అండాలు గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

:శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులను కల్పించాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు జిల్లా రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు వస్తారు కాబట్టి, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై విజయ, సర్పంచ్ బద్దం అంజయ్య, ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఆలయం ఈవో నరేందర్ రెడ్డి, మాజీ యంపిటిసి బొమ్మ గొని బస్వయ్యగౌడ్, మాజీ దేవాలయం చైర్మన్ లు




యర్రబోతు శ్రీనివాసరావు, ఆల్వ వీరారెడ్డి, దర్శ కర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేష్, ఆల్వా గోపాల్ రెడ్డి, గొరరుకంటి సజాత,గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణ, కుంభం సుభాష్ గౌడ్, వాకిటి యాదిరెడ్డి, కుంభం భాస్కర్ గౌడ్, గందు రాజు, సందిగారి చందు, జమ్మిగారి మదు, గందు లింగంయాదవ్, ఎర్పుల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ ప్రక్రియపై నిశిత పర్యవేక్షణ చేయాలి

**అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు ఆదేశం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:

ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షి ంచేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందజేయాల్సిన సామాగ్రి సక్రమంగా అందిందా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్



నిర్వహించారా లేదా అన్నదాన్ని తప్పనిసరిగా గమనించాలని, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు ప్రతి అంశాన్ని గమనిస్తూ ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.శిక్షణ తరగతుల్లో వివరించిన అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిధుల వినియోగంపై కఠిన ఆదేశాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నిధుల వినియోగంలో జాప్యం లేదా నిర్లక్ష్యం ఉంటే సహించేది లేదని స్పష్టం చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్ లో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. పీఎం శ్రీ పథకం ఉద్దేశ్యానికి అనుగుణంగా పాఠశాలలను ఆధునిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు.పీఎం శ్రీ పరిధిలో ఉన్న పాఠశాలల్లో యోగా తరగతులు, సైన్స్,గణిత ప్రయోగశాలల పరికరాల కొనుగోలు, విద్యార్థులకు పరిశ్రమలు–విజ్ఞాన కేంద్రాలపై అవగాహన పర్యటనలు, కళలు, హస్తకళలు వంటి సహపాఠ్య కార్యకలాపాలను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో పీఎం శ్రీ కింద ఉన్న 25 పాఠశాలలకు సంబంధించిన గ్రాంట్ బిల్లులు వెంటనే ఆన్లైన్ లో సమర్పించాలన్నారు. ట్రెజరీ అధికారులు నిబంధనల మేరకు త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల అమలుపై జిల్లా విద్యాశాఖ అధికారి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు.అదనపు కలెక్టర్ ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల అంశంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లాలో అర్హుల సంఖ్యతో పోల్చితే దరఖాస్తులు తక్కువగా ఉన్నాయని, ప్రతి అర్హ విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా పాఠశాలల వారీగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగా నియమించి, యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులు పూర్తి చేయాలని తెలిపారు. త్వరలో పాఠశాలల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.జిల్లాలో ఏ టి సి లుగా మార్చిన ఐ టి ఐ లలో ప్రారంభమైన కొత్త కోర్సులపై గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా కోర్సుల ఎంపికలో మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మార్చి నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 3వ తరగతి విద్యార్థుల ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ట్రెజరీ అధికారి మోహన్, అదనపు సాంఘిక సంక్షేమ అధికారి, మండల విద్యాధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాధవి లత**

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :


ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణ పరిధిలోని రాయగిరి సహృదయ వృద్ధాశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా శాఖ వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ, డైరెక్టర్ లు అంజయ్య, రాంబాయి, ఎస్ ఎన్ చారి, డివిజన్ డైరెక్టర్ రామ్ రెడ్డి, చంద్రశేఖర్, మచ్చ గిరి, లావణ్య, అరుణ, రేణుక,ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.




# భువనగిరి వార్త

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

వలిగొండ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



: మండలంలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ స్కూల్లో ఆరవ తరగతి లో ప్రవేశానికి, ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరిగిందని ప్రిన్సిపల్ రహీంనిసాబేగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ద్వారా దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుంది . ఈనెల 28 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, ఈ బీసీ విద్యార్థులకు 125 రూపాయలు, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ఫీజు ఉంటుందన్నారు. ప్రవేశం కొరకు ఏప్రిల్ 19న, ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు,ఏడు నుండి పదవ తరగతి వరకు రెండు ట్రీ నుండి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## వాహనాల తనిఖీ చేసిన సీఐ.

ఆత్మకూర్ యం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.



మండల కేంద్రంలో కాముని గూడెం ఎక్స్ రోడ్లో భువనగిరి మోత్కూరు వైపు వెళ్తున్న వాహనాలను సీఐ తనిఖీ సీఐ హనుమంతు తనిఖీ నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు ఉంచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి

## ఓ2ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

పోచంపల్లి,ఫిబ్రవరి04, ప్రభాతవార్త:



మున్సిపల్ కేంద్రంలో 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతానని యువత ఉత్సాహవంతులు రాజకీయాలకి వస్తే అభివృద్ధి చేయడంలో ముందుంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేష్,కోట మల్లారెడ్డి, సారబాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేస్తాను.. అవకాశం ఇవ్వండి

**బారాస అభ్యర్థి భూ క్యా రాంబాబు.**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:.**

ఉన్నత విద్యావంతుడు అయిన తాను మీ తోనే మీ అందరి మధ్య మీవాడిగా ఉంటూ వార్డు సమస్యలు తెలిసిన తనకు వార్డు కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే మీకు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని ఆరవ వార్డు ( ఇందిరమ్మ కాలనీ ) సిపిఎం బలపరిచిన బారాస అభ్యర్థి భూక్య రాంబాబు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష ్యంగా నిస్వార్థంగా మీకు సేవలు అందించేందుకు నాకు అంది వచ్చిన ఈ అవకాశాన్ని మీ సేవకే వినియోగిస్తానన్నారు. పట్టణంలోని అన్ని వాటిల్లో కెల్లా అతిపెద్దదైన నాలుగు లేఔట్లు గల ఇందిరమ్మ కాలనీ శివారు ప్రాంతమైనప్పటికీ అనుకున్న అభివృద్ధి సాధించలేదని, విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధం, డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణం తదితర మోలిక వసతులు కల్పనలో గతంలో బారాస చేసిన అభివృద్ధి పనులే తప్ప ప్రస్తుత రెండేళ్ల కాలంలో కాలనీలో ఎలాంటి



అభివృద్ధి జరగలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సహకారంతో వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని వస్తున్న తనను ఆదరించి అభిమానించి ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు, మురళి చారి, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, నాగేశ్వరరావు, యాదగిరి, రాజు, మేకల వెంకన్న, శివ సుధాకర్రా, సురేష్ రంగా, అజార్ సింగ్, శ్రీనివాస్ చారి, లాలు కవిత, దుర్గా, మంజుల, ఆదిలక్షి ్మ, అ ఖిల్, పద్మ, శిల్ప, ధనలక్షి ్మ, శ్రీనివాస్, తదితరులున్నారు.

## తెలంగాణకి జాతిపిత ఆచార్య జయశంకర్

**తెలంగాణ తల్లి సోనియమ్మ.... కెసిఆర్ జాతిపిత ఎలా అవుతారు?..ఫోన్ టాపింగ్ చేసినోళ్లకు నోటీసులు ఇస్తే తెలంగాణ సమాజానికి నోటీసులు ఇచ్చినట్టేనా... సీఎం రేవంత్ రెడ్డి**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అని, ప్రత్యేక తెలంగాణ కోసం తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన ఆచార్య జయశంకర్ జాతిపిత అవుతారు గానీ, వేలకోట్ల ప్రజల సొమ్ము దోచుకొని వందలాది ఎకరాల్లో ఫామ్ హౌస్ లు కట్టుకున్న వాళ్ళు జాతిపితలు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి బాట సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. కే టీ ఆర్, హరీష్ రావు, వినోద్ రావు, కృష్ణా రావు ల జాతికి జాతిపిత కే సీ ఆర్ అన్నారు. ఫోన్ టాపింగ్ చేసి పెండ్లాం మొగుడు మాట్లాడుకున్న మాటలు విన్న వారికి నోటీసులు ఇస్తే తెలంగాణ సమాజానికి నోటీసులు ఇచ్చినట్టేనా అని నిలదీశారు. గతంలో ఇచ్చిన రేషన్ బియ్యం పశువులకు దాణా వేస్తే, మేము ఇచ్చే సన్న బియ్యంతో పేదల కడుపు నిండుతుందన్నారు. ఇప్పటి వరకు21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని, మరో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు త్వరలో ఇస్తామన్నారు. నియోజకవర్గనికి మరో మూడు వేల ఇందిరమ్మ ఇండ్లను వచ్చే బడ్జెట్ లో మంజూరు చేస్తామని సీఎం పేర్కొన్నారు. వందలాది ఎకరాల్లో ఫామ్ హౌస్లు నిర్మించుకున్న కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లు ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో 8 మంది చనిపోతే దావత్ చేసుకున్నారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిదులు ఇవ్వకుండా నల్లగొండ జిల్లా మీద విషం కక్కిన వారికి ఓటు అడిగే హక్కు లేదని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థులకు ఓటు వేయొద్ద న్నారు. సూటు కేసులు మోసిన భాస్కర రావు కి మున్సిపాలిటీ ఎలక్షన్ లో ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి అడ్లూ రి లక్ష ్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యకు స్థానం లేదు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

**అడ్డగూడూరు, ఫిబ్రవరి 04 ప్రభాత వార్త:**



కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా నిరక్ష ్యం చేశారని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు డప్పు గోపి తీవ్రంగా విమర్శించారు. విద్యారంగం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ బడ్జెట్‌తోనే స్పష్టంగా బయటపడుతోందన్నారు. ఏడాదికి 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, నేటి బడ్జెట్‌లో విద్యారంగాన్ని చిన్నచూపు చూసిందని మండిపడ్డారు. ఈ బడ్జెట్ దేశంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా ఉందని ఆరోపించారు. విద్యను ఒక వ్యాపారంగా మార్చి, కార్పొరేట్ మరియు ప్రైవేట్ సంస్థలకు కొమ్ము కాసేలా బడ్జెట్ రూపకల్పన చేశారని విమర్శించారుఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను పునఃపరిశీలించి, విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డప్పు గోపి డిమాండ్ చేశారు.

## మృతి చెందిన నిరుపేద కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం.

**. ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త. .**

ఆత్మకూర్ ఎం మండలంలో కూరెళ్ల గ్రామానికి చెందిన జోగు లక్ష ్మమ్మ నిరుపేద కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 10000 ఆర్థిక సాయం అందజేశారు మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య 5000, బచ్చు రాధాకిషన్ 5000, కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరకల స్వామి. కార్యదర్శి గడ్డం అశోక్, వార్డు మెంబర్లు కే స్వప్న నాగరాజు కే మహేష్ వి ధనలక్షి ్మ, నరసింహ నాయకులు బి యాద మల్లయ్య ఐలయ్య మత్స్యగిరి జి వెంకన్న బీ లక్ష ్మయ్య ఉప్పల యాదయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పర్సాయపల్లిలో దోమల నివారణ చర్యలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 04 (ప్రభాత వార్త)**



:పర్సాయపల్లి గ్రామంలో దోమలు అధికంగా పెరిగి, దోమల ద్వారా వచ్చే విషజ్వరాల ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బానోతు సైదులు తక్షణమే స్పందించారు. చాలాకాలంగా పనిలోలేని దోమల పిచికారీ మిషన్‌ను మరమ్మతులు చేయించి, ఈరోజు గ్రామమంతా దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ కొమ్ము హరీష్, మర్యాద సైదులు, భిక్కినేటి మల్లేష్, బానోతు శ్రీను, మాలోతు రవి, లక్ష ్మయ్య, షరీఫ్, కలీము మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి చర్యలు కొనసాగుతాయని సర్పంచ్ బానోతు సైదులు తెలిపారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా..

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**

మున్సిపల్ కేంద్రంలోని పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేశారు, అనంతరం కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపించి నిరూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అధికారంలో అనేక అభివృద్ధి పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్ గౌడ్, మోటే రాజు, గునిగంటి వెంకటేష్ గౌడ్, అంకం వినోద్ పాల్గొన్నారు.






## ఉత్తమ ఫలితాలు సాధించాలి

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 04ప్రభాతవార్త**



పదవ తరగతి 2026 బోర్డు పరీక్షలు సమీపిస్తున్న వేళ, మాడుగులపల్లి కస్తూర్భ గాంధీ భాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులతో జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతిసందర్శించారు. ఈ సందర్బంగా, వారు మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్స్, పదవతరగతి పరీక్షలు సమిపిస్తున్న వేళ విద్యార్థులు చక్కగా, శ్రద్దగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లి దండ్రులకు, చదువుకున్న పాఠశాల కు మంచి పేరు తేవాలని తెలిపారు. వారి వెంట కేజీబీవీఎస్ ఓ సునీత, విద్యార్థులు తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 04ప్రభాతవార్త**



పేద ప్రజల ఆరోగ్య సమస్యలపై వృద్దులకు, వికలాంగుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనం వద్ద, సర్పంచ్ ఆరూరి నరేష్ సహకారం తో, నార్కెట్ పల్లి కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభీరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిభిరం లో దాదాపు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు, 30 మంది వృద్దులకు కామినేని ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి, కళ్ల అద్దాలతో పాటు మందులను అందించనున్న ట్లు, వైద్యులు కార్తీక్, తెలిపారు. కార్యక్రమం లో గ్రామస్తులు, వైద్యులు వేణు మాదవ్, సౌమ్య, రూప, పూజ తదితరులున్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీ చేసిన కలెక్టర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణం లోని ఎస్సీ (ఏ) బాలికల సంక్షేమ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బీ.చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులు పరిశీలించిన కలెక్టర్ హాస్టల్లో అందుతున్న వసతులు సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని బియ్యం, కిరాణా సరుకులు, వంట సామాగ్రి పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు చదువు తో పాటు స్వీయ రక్షణ పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని వార్డెన్ సావిత్రిని ఆదేశించారు. అదేవిధంగా టీఎస్ఈ ఐడబ్ల్యూసి నిధుల ద్వారా హాస్టల్లో మరమ్మతులు చేపట్టాలని అన్నారు.

# సమన్వయంతో పనిచేసే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కోదాడ హుజూర్ నగర్ లో పార్టీ అభ్యర్థులు వార్డులో ఉన్న స్థాని కులు, పట్టణ నాయకుల సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించి, పనిచేయడం ద్వారా హుజూర్ నగర్, కోదాడ మున్సిపాలిటీల లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయా లని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో కోదాడ హుజూర్ నగర్ మున్సిపాలిటీ లలో పార్టీ తరఫున పోటీ చేస్తు న్న మున్సిపల్ కౌన్సిలర్ అభ్య ర్థులతో, స్థానిక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ఓటును అభ్యర్థించాలని కోరా రు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాని వారికి నామినే టెడ్ లేదా కో ఆప్షన్ పదవులు ఇచ్చి న్యాయం చేస్తామని హామీని ఇచ్చారు. అభ్యర్థులు వార్డులో నిత్యం ప్రజలతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన తర్వాత వార్డులో చేసే అభివృద్ధి వివరిస్తూ ఈ ఎన్నికల్లో మెజార్టీ ఓట్లు, సీట్లు సాధించాలని కోరారు. ఈ సమావేశం లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మా వతి రెడ్డి, ఎర్నేని బాబు, అల్తాఫ్ హుస్సేన్, ఈడుపుగంటి సుబ్బా రావు, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లి కార్జున రావు, ఎరగాని నాగన్న గౌడ్, అట్లూరి హరిబాబు, జక్కుల వీరయ్య కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

**నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులందరూ తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు ఆయన బుధవారం స్థానిక రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నిర్వ హించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న నియమాలను పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికలలో పాల్గొనాలని సూచించారు, మాస్టర్ ట్రైనర్ ఎం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు నియామావళి అమల్లో ఉంటుందన్నారు, మున్సిపాలిటీలోని సభ్యుని ఎన్నిక ప్రకటించినప్పుడు మున్సిపాలిటీ మొత్తానికి ప్రవర్తన నియమావళి వర్తిస్తుందన్నారు, పార్టీ లేదా అభ్యర్థి గాని విభేదాలను తీవ్రతరం చేయవద్దని పరస్పర ద్వేష భావాన్ని సృష్టించొద్దని కులాలు, మతాలు మధ్య భాషల మధ్య విభేదాలు సృష్టించే కార్యకలాపాల్లో పాల్గొన్న రాదన్నారు, జాతి మతము కులము ప్రాంతము ప్రాతిపదికన ఓటు వేయమని కోరవద్దన్నారు, దేవాలయము మసీదు చర్చి లాంటి ప్రదేశాలను వేదికలుగా వాడుకొనవద్దని సూచించారు ప్రతి అభ్యర్థి ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ సూచనలను అమలు చేయాలని కోరారు, ఈ సమావేశంలో తహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, పరిశీలకులు కే పద్మజ, అకౌంటింగ్ టీం టి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి

### ధనంజయ నాయుడు

**ఓబీసీలను మోసం చేసేందుకు బిజెపి కుయుక్తులు**



**గరిడేపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాట ఫలితంగా దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం జనగణలో కుల గణన చేసేందుకు ముందుకు వచ్చిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. బుధవారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఒకపక్క బీసీ కులగణన చేపడతామని చెప్తున్న బిజెపి ప్రభుత్వం, జన గణనకోసం తయారు చేసిన 33 ప్రశ్నలతో కూడిన జాబితాలో 12వ ప్రశ్నగా ఏర్పాటు చేసిన కాలమ్ లో ఎస్సీవా, ఎస్టీవా లేదా ఇతరులలో ఉన్నారా అని ఉంటుందని, ఓబిసివా అనే కాలమ్ మాత్రం లేకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో 50 నిధులు బీసీల అభివృద్ధి కొరకు కేటాయించాల్సి ఉండగా కనీసం రెండు లక్షల కోట్లైనా విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చి ఉన్నామని తెలిపారు. ఇదే మీ పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించడం బిజెపికి దాని మిత్ర పక్షాలకు తగదని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఓబీసీలకు చెందిన ఎంపీలు అందరూ పార్టీలకతీతంగా మోనం వీడి తక్షణమే ఓబీసీ కాలమ్ బాక్సు ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటినుంచి బిజెపి పార్టీ బీసీ వ్యతిరేక విధానాలనే అవలంబిస్తున్నదని మరొకసారి బీసీలను మోసం చేసేందుకు బిజెపి సిద్ధపడుతున్నదని, బీసీలు ఐక్యమై బిసి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పార్టీకి బీసీ ఓటర్లు తగు రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# కందిబండలో వైభవంగా ధ్వజారోహణ, గ్రామోత్సవం



**మేళ్ళచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** మండలములోని కందిబండ గ్రామములో వేంచేసి యున్న శ్రీభూనీళ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా బుధవారం ధ్వజారోహణ, గ్రామోత్సవం, వసంతోత్సవం స్వామివారికి, అమ్మవారికి పుష్పాభిషేకములు, కుంకుమార్చనలు, మంగళహారతులు, వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు, తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహా చార్యులు, కేశవా చార్యులు, ధర్మకర్తలు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళ పల్లి నాగలక్ష్మివెంకటాచారి, దేశబోయిన లక్ష్మినారాయణ, ముళ్ళగిరి గోపితో పాటు తిరునాళ్ళ జాతర కమిటీల సభ్యులు, గ్రామపెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**



హుజూర్నగర్ పట్టణం లోని ఫణిగిరి గట్టు శ్రీ వేణు గోపా ల సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో ఆర్ అండ్ బి ఈ ఈ సీతా రామయ్య సతీ సమేతం గా బుధవారం దర్శించు కుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యనిర్మాణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్బి డి ఈ రమేష్, ఏ ఈ శివ ఆలయ అర్చకులు పాల్గొన్నారు




# స్పందనలో ఉత్సాహంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



నేరేడుచర్లలోని స్పందన జూనియర్ కళాశాల లో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని జరుపుకున్నారు, విద్యార్థిని విద్యార్థులు గత రెండు సంవత్సరాల నుండి విద్య నభ్యసించిన అనుభవాలు, తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు, అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి నుంచి జరగబోయే ఇంటర్ వార్షిక ఫలితాలకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన పలువురు కళాశాల విద్యార్థులను అభినందించి మెమెంటో లుఅందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి అధ్యాపకులు సతీష్ ,శ్రీధర్ , నాగ ప్రసాద్, శ్రీనివాస చారి, లింగారెడ్డి , నగేష్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ప్రభాకర్, సైదిరెడ్డి ,ఆంజనేయులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణకు నిర్ణయం

**హుజూర్ నగర్ క్రైమ్ ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో మహిళా యువ న్యాయవాది స్వప్నను బుధవారం ఉదయం కొందరు దుండగులు దారుణంగా కిరాతకంగా నరికి చంపడాన్ని నిరసిస్తూ గురువారం హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధుల బహిష్కరణకు నిర్ణయించినట్లు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు లు తెలిపారు. న్యాయవాదులందరూ విధుల బహిష్కరణ కార్యక్రమంలో పాల్గొని దివంగత మహిళా న్యాయవాది హత్య నిరసిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయాలని వారు కోరారు.

# నాడు మున్సిపల్ చైర్మన్‌గా, సర్పంచిగా నేడు కౌన్సిలర్ల గా పోటీ

**నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాత వార్త**





మున్సిపల్ చైర్మెన్ గా, సర్పంచ్ గా పనిచేసిన ఇరువురు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్నారు, నేరేడుచర్లకు చెందిన బచ్చలకూరి ప్రకాష్ 20142019 సంవత్సరం లో ఎంపీటీసీగా, 20002025 సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిలర్ గా, 20242025 సంవత్సరంలో మున్సిపల్ చైర్మన్ గా పనిచేసి ఈ మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానమైనమూడవ వార్డుకౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం తాను ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నట్లు ప్రకాష్ పేర్కొన్నారు, నేరేడుచర్ల మున్సిపాలిటీ ఏర్పాటు కాకముందు మండలంలోని రామాపురం గ్రామానికి చింతమల్ల కోటేశ్వరమ్మ 19952000 సంవత్సరంలో సర్పంచ్ గా ఎన్నికైనారు, నేరేడుచర్ల2018 లో మున్సిపాలిటీగ ఏర్పడగా రామాపురం గ్రామం మున్సిపాలిటీలో విలీనం కాగా మున్సిపాలిటీ ఎన్నికలలో 7 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు, మున్సిపల్ చైర్మన్ గా, సర్పంచిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన వీరు ఇరువురు నేడు కౌన్సిలర్ గా పోటీ చేయడం ఆసక్తికరంగా ఉంది

# యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో బరిలో 38 మంది... పదవ వార్డు ఏకగ్రీవం...

బొమ్మలరామారం (యాదగిరిగుట్ట) ప్రభాతవార్త

....యాదగిరిగుట్ట రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026 నకు సంబంధించిన 39 మంది అభ్యర్థుల తుది జాబితాను సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఎం.లింగస్వామి మంగళవారం రాత్రి తెలిపారు. ..10 వ వార్డు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు చెప్పారు. యాదగిరిగుట్ట పురపాలక సంఘం పరిధిలో వార్డుల వారీగా పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు చెప్పారు. 1వ వార్డులో గౌలికర్ అరుణ కాంగ్రెస్, మిట్ట లక్ష్మి బి ఆర్ ఎస్, బోడరాధ బిజెపి, ఠాకూర్ సంగీత సింగ్ జె ఎస్ పి 2వ వార్డులో మోతే నరసింహ ఇండిపెండెంట్,మధు బూడిద కాంగ్రెస్, బుగ్గ శ్రీకాంత్ బిజెపి, పా పట్ల నరహరి బి ఆర్ఎస్,మంద వినోద్ జె ఎస్ పి 3వ వార్డులో బరిగే రమ్య కాంగ్రెస్,కోలా కావేరీ, బి ఆర్ఎస్, కలకోట ప్రశాంత్ జె ఎస్ పి, రాజేష్ మిర్యాల ఇండిపెండెంట్, సుధా గాని శివకుమార్ బిజెపి 4వ వార్డ్ లో కాటబత్తి స్వప్న కాంగ్రెస్, దొమ్మాట సాయిలత బిజెపి, రాచకొండ జ్యోతి బి ఆర్ఎస్, 5వ వార్డులు మానుపాటి పరశురాం బి ఆర్ఎస్, బిట్టు సరోజ కాంగ్రెస్, దేవర మంజుల బిజెపి, ధీరావత్ వీరేందర్ ఇండిపెండెంట్, 6వ వార్డులో తల ప్రియదర్శిని కాంగ్రెస్, కర్రే మాధవి బిజెపి, 7వ వార్డులో ఆరె జయమ్మ బి ఆర్ఎస్, పెల్లి మేల్లి లావణ్య కాంగ్రెస్., 8వ వార్డులో ముక్కెర్ల వెంకటేష్ కాంగ్రెస్, పెరబోయిన సత్యనారాయణ బిఆర్ఎస్, లావణ్య రాకురి బి ఎస్ పి, రంగా సత్యనారాయణ బిజెపి 9వ వార్డులో డి మమత బి అర్ ఎస్ బొమ్మగాని రాజమణి బిజెపి, సాధునేని ధనలక్ష్మి కాంగ్రెస్, 10వ వార్డులో గుండ్లపల్లి వాణి ఏకగ్రీవం, 11వ వార్డులో ముక్కెర్ల మల్లేష్ కాంగ్రెస్, రచ్చ శ్రీనివాస్ బిజెపి, సయ్యద్ బాబా బి ఆర్ ఎస్, 12వ వార్డులో బబ్బురి శ్రీధర్ సిపిఐ, కంసాని కీర్తి బి ఆర్ఎస్,మిరియాల కృష్ణ బిజెపిలు బరిలో ఉన్నట్లు వివరించారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలేరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణంలోని విశ్వభారతి విద్యాలయంలో విద్యనభ్యసించిన 1998-1999 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆలేరు దినేష్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాపురెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, ఉమామహేశ్వరి , విజయ్ జలంధర్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు . సమ్మేళనం ఆత్మీయ వాతావరణం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి. సత్యనారాయణ రెడ్డి, వి. రవీందర్, పి. స్వామి, ఎల్. నవీన్, బి. నవీన్, ప్రమోద్ రెడ్డి, శ్రీకాంత్, యాకుబ్, ఎస్. దయాకర్, బాల సిద్ధులు, మోనిక రెడ్డి, లావణ్య రెడ్డి, శిల్పా, జోస్ నా, జ్యోతి జాదవ్, బి. శాంతి, మమత, సంధ్య, ఉదయ శ్రీ, జి. నందిని, సంగీత, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి వార్డు ప్రజలకు అండగా ఉంటా

ఆలేరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బుధవారం బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పాశికంటి సంపత్ కుమార్ ఇంటింటికి జోరు గా వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కమ లం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలి పించాలని ఓటర్లను కోరారు. బీజేపీ పార్టీ అగ్ర నాయకత్వం ఆశీస్సులతో, ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి, వాటి పరిష్కా రానికి శక్తివంచన లేకుండా కృషి చేసా నని హామీ ఇచ్చారు. వార్డులో తాగునీటి ఎద్దడి, విద్యుత్ దీపాల సమస్య, అధ్వా నంగా ఉన్న రోడ్ల పరిస్థితిని మెరుగు పరుస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పెరపు ఆనంద్, పాశికంటి చందు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం



ఆలేరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీతోనే మున్సిపాలిటీకి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బహదూర్‌పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ అన్నారు. మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు వడ్డెర బస్తీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ గెలుపు కోసం ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంపాల దశరథ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గులాబీ జెండాతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొంటూ, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో వట్టిపల్లి మొగిలి మల్లయ్య. మొరిగాడి వెంకటేష్ కుండే సంపత్.పిలిఫ్, రాయపురం నరసింహులు దొంతుల ఎల్లేష్, ఆలేటి అరుణ, రాయపురం సుధాకర్, రాయపురం శేఖర్, పల్లె మహేష్. కుల్ల వెంకటేష్. వస్పరి బాలయ్య. సంగి నాగరాజు. చిన్నం వెంకటేష్, తూర్పాటి సమ్మయ్య, తూర్పాటి ఆంధ్రయ, ఎర్రోజు రాజు, తూర్పాటి యాదగిరి, పడతం జాషువా,కర్రే భాస్కర్. జహంగీర్, దొంతుల రామచందర్. తూర్పాటి మోషే. చంద్రమోళి. రాజయ్య. దావీద్. జాన్.సమ్మయ్య. బీదని యాదగిరి. రాయపురం మహేష్, రాయపురం భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ పడిపోవడంతో.

## ...,2000 లక్కీడ్రా కూపన్తో 150 గజముల ఇల్లు..

రాజాపేట ఫిబ్రవరి 4 ప్రభాతవా




రియల్ ఎస్టేట్ పడిపోవడంతో తప్పని పరిస్థితుల్లో విక్రయించాల్సిన ఇల్లును లక్కీ డ్రా పద్ధతిలో అమ్ముతున్నారు. లక్కీ డ్రాల సిస్టం రాజపేట మండలానికి కూడా చేరినది. రాజపేట లోని ప్రెసిడెన్సి స్కూల్ కి వెళ్లే దారిలో 150 గజములు ఇల్లు ఉన్నది. 2000 రూపాయలు చెల్లించి కూపన్ ద్వారా లక్కీ డ్రాలో ఈ ఇల్లు పొందడానికి అవకాశం కల్పించారు. మొదటి ప్రైజ్ 156 గజముల ఇల్లు, రెండవ ప్రైజ్ ఎలక్ట్రికల్ స్కూటీ, మూడవ ప్రైస్ ఐదు మందికి సెల్ఫోన్లు 10000 విలువగలవి, నాలుగవ ప్రైజ్ 300 మందికి నాలుగు గ్రాముల వెండి నాణెములు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 12వ తేదీ నాడు డ్రా తీయనున్నట్లు నిర్వాహకుడు మహమ్మద్ జాంగిర్ తెలిపారు. అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## బాధిత కుటుంబాలకు ఉపసర్పంచ్ సాయం

రాజాపేట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాజాపేట గ్రామానికి చెందిన శామల సత్యనారాయణ అనారోగ్య కారణంగా వైద్య సదుపాయాల కోసం రాజాపేట ఉపసర్పంచి, స్వాతి చికెన్ సెంటర్ నెమిల కేదారి గౌడ్ 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఎరుకల కూతాటి .. ..నర్సయ్య మరణవార్తని చింతిస్తూ కు టుంబా నికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్ర మం లో రవీందర్,రమేష్ ,బిక్షపతి,రవి,శ్రీను, కనకయ్య , అవినాష్, చిన్న మహేష్,ఉమేష్ ,ప్రవీణ్ ,చింటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డాక్టర్ రవి సాయం

రాజాపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాజాపేట గ్రామంలో ఎరుకల కూతాటి .. ..నర్సయ్య ఇటీవల మృతి చెందగా డాక్టర్ చింతల రవీందర్ బుధవారం 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెమిలే కేదారీ రవీందర్,రమేష్ ,బిక్షపతి,రవి,శ్రీను, కనకయ్య , అవినాష్, చిన్న మహేష్, ఉమేష్ ,ప్రవీణ్ ,చింటు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి



ఆలేరు , ప్రభాతవార్త

: మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ఓటేయాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం ఆలేరు మునిసిపాలిటీ పరిధిలోని 1,8,9,10,11,12 వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని డిసిసి అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు..ప్రజాపాలన ప్రభుత్వంలో సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలతో బహిరంగంగా పొత్తు కుదుర్చుకొని సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతోందని, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, జనగాం ఉపేందర్ రెడ్డి, ఈసారపు యాదగిరి,ఏ ఎం సి చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, చింతలపాణ్ణి శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఏ.ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ముదికొండ శ్రీకాంత్, తలపల్లి మహేష్, ఎండీ సలీం, బీజాన భాస్కర్, సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆవును చంపిన పెద్దపులి



ఆలేరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:

మూగజీవాలపై పులి దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో ఆవు పై పులి దాడి చేసి చంపేసింది. గ్రామంలోని రైతు దూడల శ్రీధర్ కు చెందిన ఆవుగా బుధవారం అధికారులు గుర్తించారు. మంగళవారం ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో పులి అడుగుజాడలు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. మరుసటి రోజే శారజీపేట గ్రామంలో ఆవు పై దాడి చేసిన ఘటన నెలకొంది. రెండు రోజులుగా ఆలేరు మండలంలో పులి కదలికలు ఉండడంతో ప్రజలు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళ బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా రైతులు బావుల వద్దకు వెళ్లాలంటే ప్రాణభయంతో వణికి పోతున్నారు.ఏ వైపు నుండి పులి వస్తుందో తెలియక భయం భయంగా ప్రాణాలు అరచేతులు పెట్టుకొని మండల ప్రజలు గడుపుతున్నారు . గ్రామాల్లో భద్రత చర్యలు పెంచాలని,పులిని త్వరగా పట్టుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. మనుషుల ప్రాణాలు పోతేనే తప్ప స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత....

ముగ్గురు నిందితుల అరెస్టు, మూడు ట్రాక్టర్లు స్వాధీనం.....

రాజాపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాజాపేట మండలం బొందుగుల గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కొలనుపాక వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసు నమోదు చేశారు.

# అర్వపల్లిలో రమణీయంగా శ్రీ నరసింహుడి రథోత్సవం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 04 (ప్రభాత వార్త):**

అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ ్మనరసింహ స్వామివారి రథోత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. భూదేవి, శ్రీదేవి సమేత స్వామివారు గుడి నుండి బాజా-భజంత్రీలు, కోలాటలతో, అర్చకులు మంగళ వాద్యాల నాదంతో ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా రథంలో బయలుదేరి దేవాలయ మాడవీధుల మీదుగా అర్వపల్లి చౌరస్తా వరకు చేరుకుని, అనంతరం తెల్లవారుజామున తిరిగి దేవాలయానికి చేరుకున్నారు. తెలంగాణ ఫోక్ సింగర్స్ అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కటాక్షం కోరుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి



కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, అర్చకులు రాంబాబు, ఆనంద్, పవన్, వరద చార్యులు, వెంకట నరసింహ చార్యులు సహా భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, తొక్కిసలాటలు జరగకుండా ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో పోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**నూతనకల్.. ఫిబ్రవరి 04 ప్రభాతవార్త.....**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఖమ్మం జిల్లాల ఇండియన్ సేల్స్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తులకు కావలసినవి క్యాస్ట్. ఇన్కమ్. బ్యాంక్ ఎకౌంట్ బుక్. తెల్ల రేషన్ కార్డ్. ది చక్రం వాహనం మినహా వారి పేరు మీద ఏ వెహికల్ ఉండకూడదు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు మరియు నాలుగు ఎకరాల్లోపు పట్టా బుక్కు తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు



ఈ కార్యక్రమంలో ఉపేందర్ మహేష్ ఉపేందర్ అశోక్ యాదవ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలపై కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం



**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి, వీరు నిర్వహించిన అవగాహన సదస్సు వివరాలు సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తిరుమలగిరి మున్సిపాలిటీ బరిలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థులకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల నాగారం సీఐ మున్సిపల్ కమిషనర్ మరియు ఎం సి సి. ఎఫ్ ఎస్ టి. ఎస్ ఎస్ టి , బృందాల ఆధ్వర్యంలో పోటీలో ఉన్న కౌన్సిలర్లతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంపైఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎంసిసి అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు పాటించాల్సిన ఎన్నికల నియమావళిపై స్పష్టమైన సూచనలు చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, కులమతాల పేరుతో ఓట్లు అడగడం వంటివి నిషేధమని తెలిపారు.ఎన్నికల ఖర్చు ఎలక్షన్ ఎక్స్పెన్షన్ ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చును నిర్ణీత పరిమితికి లోబడి ఉంచుకోవాలని, ఖర్చులకు సంబంధించిన రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.శాంతిభద్రతలు లా అండ్ ఆర్డర్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### అనుమతులు పరిమిషన్

ప్రచార వాహనాలకు, మైకు సెట్లకు మరియు బహిరంగ సభలకు సంబంధించి ముందస్తుగా అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు.నిఘా బృందాలు ఎఫ్ ఎస్ టి !! ఎస్ ఎస్ టి అక్రమ నగదు రవాణా, మద్యం పంపిణీని అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఎస్ టి మరియు స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ ఎస్ ఎస్ టి నిరంతరం నిఘా ఉంచుతాయని వివరించారు. వీటన్నిటికీ లోబడి ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ప్రచారాలు చేసుకోవాలని ఆయన అన్నారు ఏ మాత్రం ఎన్నికల నిబంధనలు లోబడి చేస్తే వారిపై చర్యలు తప్పవని అని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తాసిల్దార్ హరిప్రసాద్ ఎఫ్ ఎస్ టి అధికారి జానీ మమ్మద్ ఎస్ ఎస్ టి అధికారులు మరియు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



:ఏఐసి సి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వెన్న కవిత శ్రీనివాస్ రెడ్డి, గుండు స్వరూప్ రెడ్డి, వారితో పాటు పలువురు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదల రంగారెడ్డి, కుంభం అనీల్ కుమార్ రెడ్డి, వీరేందర్, చంద్రశేఖర్, పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



ఏఐసి సి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో బుధవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వెన్న కవిత శ్రీనివాస్ రెడ్డి, గుండు స్వరూప్ రెడ్డి, వారితో పాటు పలువురు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదల రంగారెడ్డి, కుంభం అనీల్ కుమార్ రెడ్డి, వీరేందర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

# గర్భిణీలకు పౌష్టికాహారం అందించిన సర్పంచ్ కర్నాటి


**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 04 (ప్రభాతవార్త):**



జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఆరోగ్యలక్ష్మి ్మ కమిటీ సమావేశంలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న గర్భిణీ మహిళలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామంలో తల్లీ-బిడ్డల ఆరోగ్యం ముఖ్యమని, అంగన్వాడీ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు తవిటి శారద, నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, ముచ్చపోతుల సరిత, రామకృష్ణ, ఆశా కార్యకర్త శైలజ, మహిళలు పాల్గొన్నారు

# సిఈఎల్ టి శిక్షణకు ఉపాధ్యాయురాలు ఎంపిక

**తుంగతుర్తి. ఫిబ్రవరి 4. ప్రభాతవా**



విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిమ్మన బోయిన నవీన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంగుళూరు లోని ఆర్ ఐఈ(రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్) లో దాదాపు 30 రోజులపాటు నిర్వహించబోయే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు ఎంపికయ్యానని తెలిపారు. ఈనెల 5 వ తేదీ నుంచి మార్చి 6 వ తేదీ వరకు శిక్షణ కు వెళుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సంస్కృతి సంప్రదాయాలపై ఒకరోజు ప్రదర్శన నిర్వహించాల్సి ఉంటుందన్నారు .సిఈఎల్టీ వంటి ప్రతిష్ఠాత్మకమైన ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు మా పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమనీ , ఈ శిక్షణ ద్వారా ఆమె పొందే జ్ఞానం, అనుభవం పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మరింత ఉత్తమమైన బోధన అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ తెలిపారు. ఈ శిక్షణలో విజయవంతంగా పాల్గొని తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు

**తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని రాఘవపురంగ్రామపంచాయతీ జేత్య నాయక్ తండ లో అంగన్వాడీ కేంద్రంలో కమిటీ నిర్వహించడం జరిగింది ఈ కమిటీ చైర్మన్ గా సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ అంగన్వాడీ టీచర్ టి .కళమ్మ అమృత ఉపాధ్యాయురాలు బి.శివ ప్రియాంకకమిటీ నెంబర్లు గా ఆశ కార్యకర్త కె రజిత వార్డ్ మెంబర్ డి కిషోర్ యూత్ డి .మధు నీల జీజ స్వరూప సరిత సునీత సులోచన గ్రామ పెద్దలు నాగన్న సుగుణమ్మ జీజ కమలమ్మ బుజ్జి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

**బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

:తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఏ పాల సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ రాజ్ మినిస్టరియల్ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులు సభలో ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా స్థాయి ఉద్యోగాల దుస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాతూరి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి హరి శివకుమార్,



జిల్లా కోశాధికారి కల్లు రమేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కొలుపుల రమేష్, రచ్చ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ను బారి మెజారిటీతో గెల్పించాలి

**స్థానిక శాసనసభ్యులు కుంభం**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త**

: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారంభువనగిరి పట్టణం లో మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా 10,12,13, 29వ వార్డుల లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారమె లక్ష ్యంగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ అవైస్



చిస్తీ,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పోత్నాక్ ప్రమోద్ కుమార్,తాంగేళ్లపల్లి రవి కుమార్, ఈరాపాక నర్సింహా, పడిగేలా ప్రదీప్, బింగి బిక్షపతి,అమనాథ్ తదితరులు పాల్గున్నారు.

## పొగాకు ఉత్పత్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాధవి లత**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణ పరిధిలోని రాయగిరి సహృదయ వృద్ధాశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని



సూచించారు. ఈ కార్యక్రమంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా లక్ష్మీ ్మనరసింహారెడ్డి, జిల్లా శాఖ వైస్ చైర్మన్ దిద్ది బాలాజీ, డైరెక్టర్ లు అంజయ్య, రాంబాయి, ఎస్ ఎన్ చారి, డివిజన్ డైరెక్టర్ రామ్ రెడ్డి, చంద్రశేఖర్, మచ్చ గిరి, లావణ్య, అరుణ, రేణుక,ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గుండాల మండలం పరిసరాల్లో పెద్దపులి సంచారం

**గుండాల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గత రెండు రోజులుగా వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు స్థానికులు గుర్తించడంతో అటవీ శాఖ అప్రమత్తమైంది.గుండాల మండలంలోని పలు గ్రామాల సమీపంలో పులి పంజా ముద్రలు కనిపించడంతో అధికారులు ఘటన స్థలాలను పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ పెద్దపులి బరువు సుమారు 300 కిలోల వరకు ఉండవచ్చని అటవీ అధికారులు వెల్లడించారు.వ్యవసాయ బావుల వద్ద ప్రమాదంమండలంలోని రైతులు పొలాల్లో ఏర్పాటు చేసిన బావులు, మోటార్ షెడ్లు, చెరువుల ప్రాంతాల్లో పులి సంచారం ఎక్కువగా ఉండే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం తెల్లవారుజామున, రాత్రి వేళల్లో రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని సూచించారు.పులి కదలికలను పసిగట్టేందుకు అటవీ శాఖ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది.అటవీ సిబ్బందితో నిరంతర గస్తీగ్రామాల వద్ద అవగాహన చర్యలు చేపట్టారు.పులి ముద్రలు, పశువులపై దాడుల ఆనవాళ్లు లేదా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.రాత్రివేళ గుంపులుగా మాత్రమే బయటకు వెళ్లాలని,పశువులను పొలాల్లో వదిలివేయకుండా భద్రంగా ఉంచాలని,పులి అటవీ ప్రాంతానికి తిరిగి వెళ్లేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అటవీ అధికారులు తెలిపారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాది స్వప్న మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

న్యాయవాది స్వప్న మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని, న్యాయవాద రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం న్యాయవాదుల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడుతూ చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పై వారి సోదరుడు ఆస్తి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువు సోమయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య,ఎండి నిహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, సుధ గాని శ్రీహరి,చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాది స్వప్న మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలిఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: న్యాయవాది స్వప్న మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని, న్యాయవాద రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం న్యాయవాదుల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడుతూ చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పై వారి సోదరుడు ఆస్తి వివాదాలు విషయం లో అత్యంత కిరాతంగా దాడి చేసి ఆమె మృతికి కారకులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షి ంచాలని కోరారు. తగు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువు సోమయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య,ఎండి నిహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, సుధ గాని శ్రీహరి,చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## సీ ఎం కప్ నియోజకవర్గ స్థాయి పోటీలు

**మాడుగులపల్లి,ఫిబ్రవరి 04ప్రభాతవార్త**



సీ ఎం కప్ 202526 క్రీడా పోటీలలో భాగంగా, మాడుగులపల్లి మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడా కార ులు,నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొనాలని.ఈ నెల 5 తారీఖున కబడ్డీ, ఖో ఖో,వాలిభాల్ పోటీలను గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు.06 తారీఖున బాకి ్సంగ్,బాడ్మింటన్,జుడో, కరాటే పోటీలను ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ మిర్యాలగూడ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయని పూర్తి వివరాలకు,ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్ 99121 49213 ను సంప్రదించాలని, ఎంపిడిఓ వంశీదర్ పత్రికా ప్రకటన లో తెలిపారు.

## పాఠశాలలో అతిపెద్ద వేపచెట్టు నరికివేతని అడ్డుకున్న గ్రామస్తులు

**బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

చెట్టు నీడనివ్వడమే కాకుండా, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. ఉష్ణోగ్రతను తగ్గించడంతోపాటు ప్రాణవాయును (ఆక్సిజన్) అందిస్తుంది. వృక్షో రక్షతి రక్షి త: అంటారు. మానవజాతికి ఎంతో ఉపయోగకరమైన అతిపెద్ద వేప చెట్టు నరికి వేయడాన్ని పర్యావరణ ప్రేమికులు అడ్డుకున్న సంఘటన చోటుచేసుకుంది.మండలంలోని మండలంలోని జియపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సుమారు 70 సంవత్సరాలు గల అతి పెద్ద వేప చెట్టును స్థానిక ప్రజాప్రతినిధుల అండతో కొందరు నరికేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మన్నె రాజేశ్వర్, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొలిచెల్మె శ్యామ్, వార్డు సభ్యులు రఘునాకర్, సంగీతం శంకర్, ఎండి. అన్వర్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి చెట్టు నరికివేతను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న వేప చెట్టును గ్రామస్తులంతా పవిత్రంగా భావించి దసరా రోజున చెట్టుపై హిందువుల ఐక్యతను చాటుతూ ధర్మ పరిరక్షణ కోసం కాషాయపు జెండాను ఎగురవేస్తామని అలాంటి చెట్టును నరికేందుకు ప్రయత్నించడం బాధాకరమని అన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా కనీసం గ్రామసభ తీర్మానం లేకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా చెట్టు నరికే ప్రయత్నం చేశారని ఇలాంటి చర్యలను మానుకోవాలని అన్నారు. చెట్లను పెంచాల్సింది పోయి, మంచిగా ఉన్న వేప చెట్టును కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధులు ఇలాంటి చెట్లను నరికే ప్రయత్నం చేయడం మానుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి04, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్, రేవనపల్లి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చినా వెంటనే బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరింత అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అభ్యర్థులు గుండ్ల నవనీత, కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు మనదే....కష్టపడి పని చేయండి

### నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి
### బిఆర్ఎస్ అభ్యర్థులకు దిశా నిర్దేశం



**హుజూర్నగర్ (గరిడేపల్లి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** హుజూర్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. హుజూర్నగర్ లో బుధవారం పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క కౌన్సిలర్ తమ పరిధిలో కష్టపడి పనిచేయాలని తద్వారా విజయం సాధించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించి నాయకులు కార్యకర్తలు తమ సత్తాను చాటాలని కోరారు. కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో అధికార పార్టీ బలహీనతలు తెలుసుకొని మనకున్న అనుకూలమైన అంశాలను ఉపయోగించుకుంటూ ప్రతి ఓటర్ ను కలిసి ఓటు అడగాలని కోరారు. వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి అధికార పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని పరిస్థితిని ఓటర్లకు వివరించి తమదైన శైలిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపు మనదేనని, అభ్యర్థులు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, పలువురు సర్పంచులు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :**



ఇన్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరించి ప్రచారం నిర్వహించుకోవాలని ఆర్డిఒ వీ శ్రీనివాసు లు కోరారు. బుధవారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి నిబంధనలకు లోబడి ఎన్నికల ఖర్చు నిర్వహించాలని ప్రతి ఖర్చును సంబంధిత బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించి ఎన్నికల అధికారులకు తెలియ జేయాల్సి ఉంటుందని తెలిపా రు. ఎన్నికలకు సంబంధించి పరిశీలకులు ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రవా రాలను గమ నిస్తుంటారని వారికి సహక రించాలని తెలిపారు. సిఐ జి చరమంద రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ప్రశాంతం గా ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని ఎటువంటి ఘర్షణలకు అవకాశం లేకుండా చూడాలని అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల ప్రచార వాహనాలకు మైక్ పెర్మిషన్ కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల అధికారి మున్సిప ల్ కమిషనర్ బి శ్రీనివాస్ తహ సిల్దార్ బండ కవిత, ఎన్ని కల పరిశీలకులు అంబేద్కర్ ఎస్సై బండి మోహన్ బాబు మున్సి పల్ సిబ్బంది మెరిగ అశోక్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

### మోత్కూరు మున్సిపాలిటీలో రాజకీయంగా చర్చనీయాంశం

**గుండాల (మోత్కూర్) ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డు నాయకులు అధికారికంగా బీఆర్ఎస్ కండువాలు కప్పుకొని పార్టీలోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు పసునూరి యాదయ్య, చుక్క సుజాత, దయ్యాల పెద్ద మల్లయ్యలకు గాదరి కిషోర్ కుమార్ బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు నాయకులు బీఆర్ఎస్ వైపు మళ్లడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధివిధానాలు, నాయకత్వ నిర్ణయాలు తమకు నచ్చకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు వెల్లడించారు. ఈ చేరికలతో మోత్కూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బలపడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మేళ్ళచెరువు శ్రీస్వయంభూకు కోటి రూపాయల నిధులు మంజూరు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో మహాశివరాత్రి సంధర్భ ముగా 5రోజుల కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవ తిరునాళ్ళ జాతరకు మరియు దేవాలయములోని వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వ ము నుండి కోటి రూపాయలు (యస్.డి.యఫ్.) స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేసినట్లుగా బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల భారీనీటిపారుదల శాఖల మంత్రివర్యులు నలమాద ఉత్తమకుమార్రెడ్డి తెలిపారు. ఈ సంధర్భముగా కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్, ధర్మకర్తలు, గ్రామసర్పంచ్, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తంచేసి మంత్రి ఉత్తమ్కు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

### కలుసుకున్న 1963 64 బ్యాచ్ విద్యార్థులు



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1963 64 లో హెచ్ ఎస్ సి చదివిన నాటి పూర్వ విద్యార్థులు బుధవారం పట్టణంలోని ఒక మామిడి తోటలో కలుసుకొని ఆత్మీయం గా పలకరించుకొని యోగక్షేమా లు అడిగి తెలుసు కున్నారు. నాటి జ్ఞాపకాలను గురువులను గుర్తుచేసుకొని సరదాగా గడిపి అనంతరం అందరూ సంతోషంగా గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీ యుడు అమెరికాలో స్థిరపడిన కన్నెగుండ్ల రాంనర్సయ్య , ముత్తి నేని వెంకటేశ్వర్లు, ఎంబి దేవదా నం, డేవిడ్ రాజు, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, కోటా సూర్యప్రకాశ్ రావు, మదుపుల హనుమంతు, కుక్కడపు కాశ య్య, కర్నాటి రామయ్య తదిత రులు పాల్గొన్నారు

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

.... జిల్లా ఎస్పీ నరసింహ




**నేరేడుచర్ల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ పి నరసింహ హెచ్చరించారు, బుధవారం సాయంత్రం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర పోలీస్ శాఖ నూతనంగా చేపట్టిన ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికలకు ముందుగానే పోలింగ్ కేంద్రాలను, వాటి పరిసరాలను పరిశీలించుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయాలని సూచించారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని తెలిపారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై పోలీసు నిఘా ఉంచాలని కోరారు. మున్సిపల్ వార్డుల ఎన్నికలకు బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనల ప్రకారం ప్రచారం చేసుకోవాలని ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రవీందర్, సిబ్బంది ఉన్నారు.

## ముందస్తు జాగ్రత్తతోనే నివారణ

### సరైన వైద్యంతో క్యాన్సర్‌ను నివారించవచ్చు






**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04** క్యాన్సర్ ఒక భయానకమైన వ్యాధి అయినప్పటికీ, ప్రాథమిక స్థాయిలో అవగాహనతో గుర్తించి తగిన వైద్యం తీసుకుంటే తప్పకుండా నివారించగలమని అవగాహనను కామినేని వైద్య కళాశాల వైద్యులు, విద్యార్థులు ప్రజలకు కల్పించారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కామినేని వైద్య కళాశాల వైద్య విద్యార్థుల బృందంతో కలిసి వైద్యులు కామినేని హాస్పిటల్ నుండి నార్కెట్పల్లి బస్టాండ్, గ్రామంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. శరీరంపై ఎటువంటి మచ్చ కాని పుండు కానీ కంతి లాంటి గడ్డ ఏర్పడినా అది క్యాన్సర్ అయినా కాకపోయినా అశ్రద్ధ చేయకుండా వైద్యుల సలహాతో నిర్ధారణ చేసుకోవాలని, తద్వారా మంచి వైద్యంతో దానిని నివారించే ప్రయత్నం కూడా చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ గుర్తింపు నివారణ అంశాలతో కూడినటువంటి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి ప్రతి ఒక్కరికి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి డైరెక్టర్ లూథర్ ముఖ్యఅతిథిగా వ్యవహరించగా కళాశాల ప్రిన్సిపల్ బాబాసాహెబ్, సూపరింటెండెంట్ రామమోహన్, మెడికల్ అడ్మినిస్ట్రేషన్ రంగారావు,ప్రొఫెసర్ మనోజ్, వైద్యులు,వైద్య విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంచల మైసమ్మ వార్షికోత్సవ గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండలంలోని నెమరగోముల సమీపంలోని, మీది తండా గ్రామ పరిధిలోని గల కంచల మైసమ్మ తల్లి 14వ వార్షికోత్సవ వేడుకల గోడ పత్రికను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 7,8 రెండు రోజులు జరిగే ఉత్సవాల భాగంగా 6వ తేదీ శనివారం మంటపారాధన, దేవి హోమం, అమ్మవారికి అభిషేకాలు అలంకరణ కార్యక్రమాలు,7వ తేదీ ఆదివారం బోనాలు కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, మీది తండా సర్పంచ్ రమావత్ సురేష్ నాయక్, ఉపసర్పంచ్ గుగులోతు రాములు, నెమరగోముల సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్, వార్డు సభ్యులు ధరావత్ సుజాత రవి, ఆలయ ఛైర్మన్ రావత్ వెంకటేష్, వైస్ ఛైర్మన్ రమావత్ కిషన్, సంకురి కృష్ణ, దిరావత్ రామచందర్ ఉన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం 33వ వార్షికోత్సవం

**మోతె, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త..**

మోతె మండలంలోని మామిల్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం 33వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత ఎండి. జానిమియా మాట్లాడుతూ, గత 33 సంవత్సరాలుగా తమ విద్యాసంస్థను విజయవంతంగా నడిపిస్తున్నామంటే అందుకు ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రుల సహకారమేనని అన్నారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడిన అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే గురుకుల, నవోదయ, సైనిక్ పాఠశాలలకు విద్యార్థులను సిద్ధం చేసే విధంగా కోచింగ్ అందించి, వారికి సీట్లు సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పలువురు విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసంలో మంచి స్థాయికి చేరుకోవడం తమకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యా



సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుడిగా తెలుగు ఉపాధ్యాయుడు లక్ష్మయ్య ను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మీరంబి, అకాడమీ డీన్ అజారుద్దీన్, ప్రిన్సిపాల్ సఫియా, డైరెక్టర్లు సయ్యద్ మియా, ఆజాద్, సబీహా అంజు, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, డీ రాములు, పుల్లయ్య, సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీ కొని 13 గొర్రెలు మృతి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణం లోని శరణ్య గ్రీన్ హోమ్స్ సమీపంలో నార్కెట్పల్లిఅద్దంకి రహదారి పై కారు ఢీ కొని 13 గొర్రెలు మృతి చెందాయి. నందిపాడు గ్రామానికి చెందిన బాధితుడు చిమట వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం..... బుధవారం సాయంత్రం తన గొర్రెల మందను మేపుకొని ఇంటికి తోలుకు వస్తున్న క్రమంలో నార్కెట్పల్లి అద్దంకి రహదారి పై వేగంగా వచ్చిన ఓ కారు గొర్రెల మందను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 13 గొర్రెలు మృతి చెందగా మరో రెండింటికి కాళ్ళు విరిగాయి. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 2లక్షలు విలువ ఉంటుందని, బాధితుడు వెంకటయ్య పిర్యాదు మేరకు టూ టౌన్ సీఐ సోమ నర్సయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మారేపల్లి లో వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:**



అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి విమాన రథోత్సవాన్ని గ్రామ పురవీధుల్లో శోభయానంగా భారీగా తరలి వచ్చిన భక్తుల నడుమ కొనసాగింది. యాగ్నిక స్వాములు కృష్ణ చైతన్య బృందావనం, దేవాలయ అర్చకులు ఎస్బి శేషాచార్యులు ఆధ్వర్యంలో రథోత్సవం కొనసాగగా కార్యక్రమంలో సర్పంచ్ వడ్డగోని సరస్వతి లక్ష్మయ్య, ఈవో అంబటి నాగిరెడ్డి, ఉపసర్పంచ్ గండికోట సతీష్, మాజీ చైర్మన్లు తిరుమల వెంకటాచార్యులు, మెండే కొండలు, గడిద శ్రీకాంత్ , మట్టపల్లి వెంకన్న, గడిద సీనయ్య, గ్రామ కార్యదర్శి పెరుమాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**యాదాద్రి భువనగిరిబ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ వార్డు ఎన్నికలను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో పోలింగ్ సిబ్బంది నియామకాల్లో కీలకమైన ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం విజయవంతంగా పూర్తి చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సాధారణ పరిశీలకులు గౌతమి సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా కంప్యూటర్ ఆధారిత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి మానవ జోక్యానికి తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీల పరిధిలోని 104 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిపి ప్రిసైడింగ్ అధికారులు 257 మంది, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు 257 మంది, ఇతర పోలింగ్ అధికారులు 514 మందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. పోలింగ్ రోజు అనుసరించాల్సిన విధానాలు, ఈవీఎం నిర్వహణ, ఓటర్ల గుర్తింపు, ఓటింగ్ ముగిసిన అనంతర ప్రక్రియలపై స్పష్టమైన అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో నిరక్ష్ ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖతో సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. అలాగే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణతో పాటు వివిధ శాఖలకు చెందిన ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఏప్రిల్ లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**సీఎం రేవంత్ రెడ్డి**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**

వచ్చే నూతన బడ్జెట్ ఏప్రిల్ లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్ఫూర్తితో




ప్రవేశపెట్టిన ఇందిరమ్మఇండ్ల పథకాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు . గత పది ఏళ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టించకపోగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లంటూ ప్రజలను మోసం చేశారన్నారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వనిదేన న అన్నారు. మిర్యాలగూడ పట్టణ శివారులో బుధవారం ప్రజా పాలన ప్రగతి బా ట పేరున నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో బాం ాస ఎమ్మెల్యే, ఆ పార్టీ నాయకులు కాంగ్రె స్ కార్యక ర్తలు బెదిరించినప్పటికీ ఎదురు దాడి చేసే విరోచితంగా పోరాడిన స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ అండతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు.





జనాభాలో 25!! మందికి ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణం లో 55వేల మందికి నూతన రేషన్ కార్డులు అందించి 96 వేల మందికి రేషన్ బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ లో 1.7 లక్షల మంది రైతుల నుండి 2,943 కోట్ల విలువ చేసే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వం నెల్లికల్లు ,తోపుచర్ల ,దున్నపోతుల లిఫ్టు ఇతర లిఫ్టులక శంకుస్థాపన చేసి వదిలేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసేందుకు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు . కృష్ణా నది జలాల ఉపయోగం కొరకు కృష్ణా బేసిన్ లో తెలంగాణకు రావలసిన నీటి వాటాను దక్కించుకునేందుకు తెలంగాణ ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా కృషి చేస్తామన్నారు. సాగర్ ప్రధాన కాల్వ ,వజిరాబాద్ మేజర్ కాల్వ మరమ్మతులకు నిధులు విడుదల చేస్తామన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధికి సహకరిస్తామని ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అనంతరంజిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూఎస్సీ ,ఎస్టీ ,బీసి విద్యార్థుల విద్య కోసం రూ. 200కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల ల నిర్మాణాలు చేపట్టడం కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. సభాధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ న జిల్లా గా ఏర్పాటు చేయాలని రాష్ట్రం లోనే ఆదర్శ మున్సిపాలిటీ గా అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. రాజకీయ అనుభవం లేకున్న ప్రజలతో కలిసి సమస్యల పరిష్కరానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. పైరవీలకు , కమీషన్లకు క క్కుర్తి పడకుండా అభివృద్ధికి ప్రాదా న్యత ని స్తున న్నట్లు పేర్కొన్నారు .నన్ను న ్మ్మి ఓటు వేసిన ప్రజలను వమ్ము చేయనని తెలిపారు. మి ర్యాలగూడ మున్ ్సపాలిటి ని స్వచ్ఛ మున్సిపల్ గా చేసేందుకు కృషి చెస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల లొ కాంగ్రెస్ జెండా ఏగరవేసి సీఎం రేవంత్ రెడ్డి కి కానుకగా ఇస్తాన ని అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ ని కార్పొరేషన్ గా ఆఫ్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. డంపింగ్ యార్డు తరలింపుకు స్దల సేకరణ చెసి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్టీసి బస్టాండ్ న ్ ు



ఆధునీకరించాలన్నారు. దామరచర్ల మండలంలో 50 పడకల హస్పటల్ మాంజూరు చేయాలని కోరారు. రైతుల కోసం ఇచ్చిన రూ.2 కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాను తప్ప ఫేక్ చెక్ ఇవ్వలేదని తెలిపారు. చెక్ అందించినప్పటి నుంచి ఎకౌంట్ లో 2.30 కోట్లు ఉన్నట్లు బ్యాంక్ స్టేట్మెంట్ ను చూపించారు. ఈ సమావేశంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలునాయక్, పద్మావతి, జై వీర్ రెడ్డి, వీరేశం, సామేలు, ఎమ్మెల్సీ సత్యం, జిల్లా అధ్యక్షులు కైలేష్, నాయకులు పగిడి రామలింగయాదవ్, చిరుమర్రి కృష్ణయ్య, గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి గోదాల జానకిరామ్ రెడ్డి, చిలుకూరు బాలు, నర్సిరెడ్డి, చల్ల వెంకన్న యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, ఆంబోతు చక్ర నాయక్, గుండు న ్రేందర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.